01ATP22.qxd:01ATP22.qxd 17/07/26 10:57 PM Page 1






అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 17 జూలై 2026 పేజీలు : 04


# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాదర్బార్

**- వినతుల స్వీకరణతో పాటు అక్కడికక్కడే పరిష్కారానికి చర్యలు**
**- సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి**
**- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు**




ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అధికారులు, పజాదర్బార్‌లో పాల్గొన్న ఆర్డీఓ, డీఎస్పీతో పాటు వివిధ శాఖల అధికారులు.

**కళ్యాణదుర్గం, జూలై 16 ప్రభాతవార్త:** ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారి సమస్యలను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు. గురువారం కళ్యాణదుర్గం ప్రజావేదికలో నిర్వహించిన ప్రజాదర్బార్ (గ్రీవెన్స్) కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి పెద్దఎత్తున వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజా సమస్యలు పేరుకుపోయాయని, వాటి పరిష్కారంపై తగిన శ్రద్ధ చూపకపోవడంతో అనేక ఇబ్బందులు తలెత్తాయని విమర్శించారు. ప్రస్తుతం ప్రజల సమస్యల పరిష్కారానికే కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ఆర్డీఓ వసంత్‌బాబు, డీఎస్పీ రవిబాబు, వివిధ శాఖల అధికారులతో కలిసి ఒక్కో వినతిని పరిశీలించిన ఎమ్మెల్యే, సాధ్యమైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ, సంక్షేమపథకాలు, భూ సమస్యలు, పెన్షన్లు, తాగునీరు, విద్యుత్, మౌలిక వసతులు తదితర అంశాలకు సంబంధించిన వినతులు అందినట్లు తెలిపారు. ఆర్థికపరమైన అంశాలు లేదా వివాదాస్పద కేసులకు సంబంధించిన సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రజలు ఇచ్చిన ప్రతి వినతిని నమోదు చేసి, నిర్ణీత గడువులో పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందే విధంగా పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంత్‌బాబు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బోయ లక్ష్మీదేవి రమేష్, డీఎస్పీ రవిబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మెరుగైన ఫలితాలు కోసం "మిషన్ మార్చి ఎస్ఎస్‌సి"...!

**- విద్యా సంవత్సరం మొదటి నుండే కార్యాచరణ - ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు ప్రత్యేక తరగతులు**
**- జూలై 13 నుండి నవంబర్ వరకు అమలు - రోజువారి షెడ్యూల్ ను విడుదల చేసిన విద్యాశాఖ**

**అనంతపురం న్యూటౌన్, జూలై 16 ప్రభాతవార్త**

పదవ తరగతిలో వంద శాతం మెరుగైన ఫలితాలు సాధించడానికి విద్యాశాఖ మొదటి నుండే ప్రత్యేక కార్యాచరణను రూపొందించింది. అందుకు మిషన్ మార్చి 2027 పేరును ఖరారు చేసింది. జూలై 13 నుండి నవంబర్ వరకు షెడ్యూల్ ని విడుదల చేసింది. ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. వారానికి ఒకసారి పరీక్ష నిర్వహించి అందులో వచ్చిన ఫలితాలను లీప్ యాప్ లో అప్లోడ్ చేయనున్నారు. అనంతపురం జిల్లాలో 202627 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 18,961 మంది పదో తరగతి విద్యార్థులు చదువుతున్నారు. ప్రతి ఏడాది పదో తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి జిల్లాలో అనంత సంకల్పం పేరుతో వందరోజుల ప్రత్యేక తరగతులు అమలు చేస్తున్నారు. కానీ ప్రతి ఏడాది ఫలితాలు 70 నుండి 75 శాతం లోపే వస్తున్నాయి. అయితే ఈ విద్యా సంవత్సరం నుండి వంద శాతం ఫలితాలు సాధించడానికి విద్యాశాఖ ప్రత్యేక కార్యాచరణను రూపొందించింది. దీనిని అమలు చేయడానికి తాజాగా రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు అన్ని ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ప్రతిపాదనను ముందు పెట్టడం జరిగింది. అప్పుడు నాయకులు దీనిని పాఠశాలల సమయంలోపే నిర్వహించాలని కోరినట్లు సమాచారం. ఆ ప్రత్యేక కార్యచరణను జూన్ 13వ తేదీ నుండి నవంబర్ 27 వరకు షెడ్యూల్ తయారు చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో అమలు చేయాలని విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.




ఈ ప్రత్యేక తరగతులు ముగిసిన తర్వాత జిల్లాలో ప్రత్యేకంగా వందరోజుల యాక్షన్ ప్లాన్ ను కూడా అమలు చేయనున్నారు.

**మిషన్ మార్చ్ ఎస్ఎస్సి 2027 షెడ్యూల్:** ఈ ప్రత్యేక కార్యాచరణ జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి2020), జాతీయ పాఠ్యప్రణాళిక చట్రం (ఎన్ సిఎఫ్2023) మార్గదర్శకాలకు అనుగుణంగా, ఎన్‌సీఈఆర్‌టీ కి చెందిన ఖిపరాఖ్ఖి సంస్థ సిఫార్సు చేసిన సామర్థ్య ఆధారిత విశ్లేషణ విధానానికి అనుగుణంగా రూపొందించబడింది.

**కార్యాచరణ ముఖ్య విశేషాలు:** ఈ కార్యాచరణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో ఈనెల 13 నుండి నవంబర్ వరకు వరకు అమల్లో ఉంటుంది.

**సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు :** పాఠశాల పని దినాల్లో రోజు సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు ప్రత్యేక విద్యా మద్దతు సెషన్ నిర్వహిస్తారు. ఇందులో సబ్జెక్టుల పునర్విమర్శ మరియు సామర్థ్య ఆధారిత స్లిప్ టెస్టులు ఉంటాయి.

**డిజిటల్ మద్దతు (లీప్ యాప్):** ప్రభుత్వ పరీక్షల బోర్డు ఈ కార్యాచరణకు సంబంధించి రోజువారీ షెడ్యూల్స్, క్వశ్చన్ బ్యాంకులు, స్టడీ మెటీరియల్ మరియు స్లిప్ టెస్టులను ప్రత్యేకంగా రూపొందించిన లీప్ ఇయర్, బిఎస్ఈ వెబ్ సైట్లో పొందుపరచడం జరుగుతుంది.

**వైవిధ్యభరిత బోధనా పద్ధతి:** విద్యార్థుల స్థాయిని బట్టి రెండు విభాగాలుగా బోధన సాగుతుంది. రైజింగ్ స్టార్స్ (లెవెల్-1) లో కనీస అభ్యసన నైపుణ్యాలు మరియు పునాదిని బలోపేతం చేయడం కోసం. అలాగే షైనింగ్ స్టార్స్ (లెవెల్-2) లో ప్రతిభావంతులైన విద్యార్థుల్లో ఉన్నత స్థాయి సామర్థ్యాలను పెంపొందించడం కోసం.

**నిరంతరం ఉపాధ్యాయుల పర్యవేక్షణ :** ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, వెనుకబడిన వారికి ప్రత్యేక బోధన అందిస్తారు. అలాగే ప్రతిభావంతులకు తగిన మార్గదర్శకత్వం చేస్తూ ప్రగతి రికార్డులను క్రమబద్ధంగా నమోదు చేస్తారు.

విద్యాశాఖ అధికారులు కూడా నిరంతరం పర్యవేక్షణ: ఈ కార్యాచరణ ను క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు కావడానికి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు విద్యాశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపి, వారిని రేపటి సవాళ్లకు సిద్ధం చేసేందుకే ఈ సామర్థ్య ఆధారిత అభ్యసన కార్యక్రమాన్ని తీసుకువచ్చాం అని విద్యాశాఖ పేర్కొన్నారు. రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు-2027 లో ప్రతి పదో తరగతి విద్యార్థి అత్యుత్తమ విజయం సాధించేలా... ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యా రంగానికి చెందిన భాగస్వాములందరూ ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని విజయవంతం చేయాలని విద్యాశాఖ విజ్ఞప్తి చేసింది.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు నడుం బిగించిన వీ.కే

**- కాంగ్రెస్, టిడిపి దౌర్జన్యాలను ఎండగట్టారు**
**- యువకులకు శిక్షణ, వ్యూహారచనలో ఆయనకు ఆయనేసాటి**
**- ఆయన జీవితం ఎందరికో యువతకు స్ఫూర్తిదాయకం**
**- వీ.కే వర్ధంతి సందర్భంగా 18న సిపిఐ కార్యాలయంలో, 19న వీకే భవన్ లో ప్రత్యేక కార్యక్రమాలు**

**అనంతపురం, జులై 16, (ప్రభాతవార్త బ్యూరో)**

నీతి, నిజాయితీ, విలువలతో కూడిన ఆయన జీవితం, పోరాట పటిమ రాజకీయాల్లో నేటి యువతీ యువకులు ఆదర్శంగా తీసుకోవచ్చు. ప్రజా సమస్యలపై , సామాజిక బాధ్యతలపై ఎవరికి తలవంచకుండా మొక్కవోని దీక్షతో ఎలా పోరాడవచ్చు, తమ లక్ష్యసాధన కోసం పోరాట పటమతో ఎలా ముందుకెళ్లొచ్చు, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఏ విధంగా నడుం బిగించవచ్చు అన్నది ఆయన జీవిత పాఠం తెలుసుకుంటే అర్థమవుతుంది. ఒకవైపు ప్రజా సమస్యలపై పోరాడుతూ మరోవైపు వామపక్ష భావాల వైపు యువత మొగ్గు చూపేవిధంగా ఆ పెద్దాయన ప్రయత్నం ఉమ్మడి అనంతపురం జిల్లాలో అంతా ఇంతా కాదు. ఆయన ఎవరో కాదు. కరువు పై నిరంతరం పోరాటంతో కరువు రెడ్డి గా గుర్తింపు తెచ్చుకున్న వి. కే. వీకే పూర్తి పేరు వలిపిరెడ్డి కొండారెడ్డిగారి ఆదినారాయణ రెడ్డి. ఎర్రజెండా స్ఫూర్తితో స్వాతంత్ర ఉద్యమంలో కూడా కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ఎంతో కృషిచేసిన వీ.కే ఆదినారాయణ రెడ్డి ఈనెల 18 తేదీన వర్ధంతిని పురస్కరించుకొని అనంతపురం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా నాయకులు ,శ్రేణులు ఈనెల 18 తేదీన ఉదయం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈనెల 19వ తేదీన ఉదయంపూట అనంతపురంలోని వీ.కే భవన్లో మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ఎమ్మెల్యే వీ. కె .ఆదినారాయణ రెడ్డి జీవిత విశేషాలపై ప్రభాతవార్త ప్రత్యేక కథనాన్ని అందిస్తోంది. విద్యార్థి నాయకుడిగా. కార్మిక నేతగా. ప్రజా ప్రతినిధిగా. రైతు బాంధవుడుగా. విద్యార్థి.యువజన. సంఘాలకు మార్గదర్శకుడిగా విభిన్న ప్రతిభావంతుడుగా అనంతపురం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాతలలో ఒకరిగా కమ్యూనిస్ట్ ఉద్యమానికి సేవలు అందించిన ధన్యజీవి కరువు రెడ్డి అను పిలవబడే వీకే నేటి యువతీ యువకులకు ఆదర్శం .1917 సంవత్సరంలో అక్టోబర్ 8న తాడపత్రి నియోజకవర్గం పెద్దపప్పూరు మండలంలోని చీమల వాగుపల్లి గ్రామంలో రంగప్ప, రంగమ్మ అను దంపతులకు జన్మించారు. విద్యార్థి దశ నుండి జాతీయ భాగాల వైపు ఆకర్షించబడ్డారు. వి.కే మితబాసి. ఎప్పుడు పుస్తకాలు చదివేవారు. తమ గ్రామంలో నెలకొన్న పరిస్థితులు, పరిణామాలు వీ.కె ను రాజకీయాల వైపు మల్లే విధంగా చేశాయి. విద్యార్థి ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ వచ్చారు. జిల్లాలో అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చింది ఈ సమ్మె దాదాపు 15రోజులు తీవ్ర నిర్బంధంలో. లాటిచార్జీల మధ్య కొనసాగింది. అప్పటి రాయలసీమ సీడెడ్




వలిపిరెడ్డి కొండారెడ్డిగారి ఆదినారా యణ రెడ్డి (ఫైల్‌ఫోటో)

కాలేజీ ప్రస్తుత ఆర్ట్స్ కాలేజీ కెమిస్ట్రీ ల్యాబ్ కాలిపోయింది. దానిని సాకుగా తీసుకుని విద్యార్థి నాయకుడైన వీ.కే ఆదినారాయణ రెడ్డి ని మరి కొంతమంది పైన కేసులు పెట్టి జైలుకు పంపించారు. 1943 నాటికి కమ్యూనిస్టు పార్టీలో చేరారు. జన్మించింది ధనిక రైతు కుటుంబంలో అయినప్పటికీ పార్టీ నిర్ణయం మేరకు వ్యవసాయ కార్మికుల పోరాటాలు నిర్వహించారు. చీమలువాగపల్లె. తరిమెల గ్రామాలలో కూలి రేట్లు కోసం పోరాటాలు ప్రారంభమయ్యాయి. వీకే కుటుంబ సభ్యులు అందరూ . నాన్న,అన్నలు, చెల్లెళ్లు అందరూ వీకేకి మద్దతుగా నిలిచారు. తరిమెల, చీముల వాగుపల్లి లో మొదలైన కూలి రేట్ల పెంపు ఉద్యమం ఇతర ప్రాంతాలకు కూడా వచ్చింది. సోదన పల్లి, జలాలపురం, పెరవలి, చిత్రచేడు, ఎక్కలూరు, చిక్కులూరు, పూలకుంట, బుక్కపట్నం తదితర ప్రాంతాల్లో శాఖలు ఏర్పడ్డాయి. 29 సంవత్సరాల వయస్సుకే వీకే వాటికి నాయకత్వం వహించారు. 1943 సంవత్సరంలో అనంతపురంలోని కమలానగర్ లో కమ్యూనిస్టు పార్టీ ఆఫీసులో పుచ్చలపల్లి సుందరయ్య ఆధ్వర్యంలో. ఐదుకల్లు సదా శివన్, తరిమెల నాగిరెడ్డి, నీలం రాజశేఖర్ రెడ్డి, విద్వాన్ విశ్వం. వీకేతో సమావేశం నిర్వహించి నీలం రాజశేఖర్ రెడ్డి ని జిల్లా కార్యదర్శిగా జిల్లా కమ్యూనిస్టు కమిటీ ఏర్పడింది.. జిల్లాలో మొదట వ్యవసాయ కూలీల సమ్మె 1949లా జరిగింది. అర్థ శేరు కూలీ పెంపు కోసం కూడ పోరాటాలకు ఉధృతం చేయాల్సిన పరిస్థితి ఆనాడు వచ్చింది పార్టీపై నిషేధించబడిన రోజులలో రహస్య జీవితం గడపాల్సిన వచ్చింది. వి . కే.ఆదినారాయణ రెడ్డి మొదట కళ్యాణ్ దుర్గంలో ఉన్నారు. అప్పటికే అక్కడ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం లేదు. సానుభూతిపరులు ఉన్నారు. దాచిపెట్టడానికి. రక్షణ ఇవ్వడానికి చాలా దగ్గరగా ఉండేవాళ్ళు తప్ప ఎవరు సిద్ధపడలేదు. ఆ సందర్భంలో ఎన్నో కష్టాలు వచ్చినా వాటిని తట్టుకొని పార్టీ చెప్పిన బాధ్యతలను నిర్వహించారు. బాంబేలో జరిగే రాజకీయాల్లో తరగతులకు వెళ్లాల్సిందిగా సిపిఐ నేత నీలం రాజశేఖర్ రెడ్డి నుండి సమాచారం అందింది. ఇక్కడ నెల రోజుల పాఠశాలలో పిసి జ్యోషి. జి అధికారి. ఎంకే కృష్ణన్ మొదలైన వాళ్ళు ఎన్నో రాజకీయ శిక్షణ పాఠాలు చెప్పినారు. ఇదే తన సిద్ధాంతం కు, తన రాజకీయనిర్మాణ శిక్షణకు పునాదిగా పని చేసిందని వీకే తన డైరీలో రాసుకున్నారు. రాయలసీమలో తీవ్రమైన కరువు వచ్చింది. బ్రిటిష్ ప్రభుత్వం నిర్వహిస్తున్న కరువు క్యాంపుల్లో అధికారులు స్థానిక కాంగ్రెస్ నాయకులు అక్రమాలకు పాల్పడకుండా పార్టీ తరపున వాలంటీర్లు పెట్టే వారు. ఆదోని. ఎమ్మిగనూరు పత్తికొండ. ప్రాంతాలకు వీకే వెళ్లి వాలంటీర్ గా పనిచేశారు. ఈ ఏరియా పార్టీ

మిగతా 3 లో.....

# హంద్రీనీవా పనులలో అంచనాలు పెరగడం తప్పా.. ఫలితాలు రావడం లేదు

**- చంద్రబాబు నిర్లక్ష్యం వల్లే మిగులు జలాలపై ఆధార పడాల్సిన పరిస్థితి - రాయలసీమ ప్రాజెక్టుల స్థితిగతులపై 19న హంద్రీనీవా పనుల పరిశీలన - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత**



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

**అనంతపురం సిటీ, జులై 16 ప్రభాతవార్త**

హంద్రీనీవా పనుల విషయంలో అంచనాలు పెరగడం తప్పితే ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. జిల్లా వైసిపి కార్యాలయంలో గురువారం వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డిలతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల స్థితిగతులను అధ్యాయనం చేసేందుకు అన్ని జిల్లాల్లో ఏర్పాటు అయిన టాస్క్‌ఫోర్స్ కమిటీలు పని చేస్తాయన్నారు. ప్రాజెక్టులపై అధ్యాయనం చేసి అదనపు జలాల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే ఈ నెల 19న కూడేరు మండలం సోల సముద్రం వద్ద హంద్రీనీవా పనులను పరిశీలించేందుకై దాదాపు రెండు కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టడం జరుగుతుందన ఆనరు. హంద్రీనీవా ద్వారా 6.25 లక్షల ఎకరాకలు సాగునీరు, 33 లక్షల జనాభాకు తాగునీరు అందిచాల్సి ఉందన్నారు. ఎన్టీఆర్ హయాంలో ప్రాజెక్టుకు రూప కల్పన చేస్తే చంద్రబాబునాయుడు 1996లో 40 టీఎంసీలకు శంకు స్థాపన చేసి తిరిగి 1999లో 5 టీఎంసీలకు కుదించి శంకు స్థాపన చేశారన్నారు. కేవలం శంకు స్థాపనలకు చంద్రబాబు పరిమితమైతే, 2005లో నాటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ 40 టీఎంసీల సామర్థ్యంతో హంద్రీనీవా పనులు చేపట్టిన ఫలితంగానే 2012లో కృష్ణ జలాలు హంద్రీనీవా ద్వారా జీడిపల్లికి వచ్చాయన్నారు. కానీ గతంలోనే చంద్రబాబునాయుడు పనులు చేపట్టి ఉంటే నికర జలాలు దక్కేవని చంద్రబాబు నిర్లక్ష్యం వల్ల నికర జలాలు లేకుండా మిగులు జలాలపైనే ఆధార పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. నేడు కూటమి నేతలు రూ.3,850 కోట్లతో పనులు చేశామని గొప్పలు చెబుతున్న అనుకున్న మేర నీరు రావడం లేదని పేర్కొన్నారు. నిజంగాపనులు 3,800 వచ్చి ఉంటే 170 రోజుల్లోనే 51 టీఎంసీలు వస్తాయని 242 రోజులు ఎందుకు పట్టిందని ఆయన ప్రశ్నించారు. ఒకవైపు హంద్రీనీవా ప్రధాన కాలువలు కుదించి మరోవైపు బ్రాంచ్ కెనాల్ కింద విస్తరణ చేపడుతున్నారని, బహుషా ఇది ఏమైనా నూతన టెక్నాలజీఏమోనని ఆయన ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి శైలజానాథ్ మాట్లాడుతూ.. హంద్రీనీవా కెపాసిటీని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎల్‌నినో ప్రభావం రాబోతోందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని, తాగునీటికి కాదు సాగునీటికి కూడా ఇబ్బంది ఏర్పడే పరిస్థితి ఏర్పడబోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టులు రాయలసీమ లిఫ్ట్‌కోసం టాస్క్‌ఫోర్స్ కమిటీ ఉద్యమిస్తుందన్నారు. 19న జరిగే కార్యక్రమానికి జిల్లా శ్రేయస్సు కోరు ప్రతి ఒక్కరు తరలి రావాలని ఆయన కోరారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. హంద్రీనీవాపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముద్ర చెరిపేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. హంద్రీనీవా విషయంలో ఆదిలోనే గొంతునొక్కే ప్రయత్నాలు గతంలో చంద్రబాబు చేశారని, అందులో భాగంగానే 40 టీఎంసీల సామర్థ్యాన్ని 5 టీఎంసీలకు కుదించారన్నారు. ఆల్‌మట్టి, అప్పర్ భద్ర, తెలంగాణలో అక్రమ ప్రాజెక్టుల కారణంగా రాయలసీమలోని తాగునీటి ప్రాజెక్టులకు ప్రమాదం ఏర్పడనుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశార. సాగునీటి ర్పఆజెఉక్టల విషయంలో ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తామని ఆయన పేర్కొన ఆనరు.

చోళ సముద్రం సమీపంలోని హంద్రీనీవా కాలువలను పరిశీలించి ఆ ప్రాంత రైతులు,ప్రజలతో సమస్యలు తెలుసుకుంటామని ఆయన పేర్కొన్నారు.. కార్యక్రమానికి రైతులు, మేదావులు, పార్టీలకు అతీతంగా అభివృద్ధిని కాంక్షించే నేతలు హాజరు కావాలని ఆయన సూచించారు. సమావేశంలో గ్రేటర్ రాయలసీమ అధికార ప్రతినిధి కెవి.రమణ, రాష్ట్ర కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి శివారెడ్డి, సాంస్కృతిక విభాగం నగరాధ్యక్షులు కేశవరెడ్డి, వైసిపి యువజన విభాగం నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యత కలిగిన ఆహారం అందించండి

**- రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి**

**కళ్యాణదుర్గం రూరల్ జులై 16 ప్రభాతవార్త**

ప్రభుత్వం వసతి గృహాల్లో అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యత కలిగి ఉండాలని ఈ విషయంలో రాజీ పడవద్దని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి పేర్కొన్నారు కళ్యాణదుర్గం బీసీ బాలికల వసతి గృహాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న ఆహార నాణ్యత, వసతి సౌకర్యాలు, పారిశుధ్య పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని వంటశాలలు, స్టోర్‌రూమ్‌లు, ఆహార పదార్థాల నిల్వ విధానం, తాగునీటి సౌకర్యం, భోజనశాల, హాస్టల్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న భోజనం నాణ్యత, మెనూ ప్రకారం ఆహారం అందుతున్న తీరును, ఇతర వసతి సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తెలిపిన అభిప్రాయాలను నమోదు చేసుకున్న ఆయన, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనంతరం హాస్టల్ వార్డెన్ పద్మావతితో సమావేశమై రోజువారీ మెనూ రిజిస్టర్లు, ఆహార పదార్థాల కొనుగోలు, పంపిణీ, స్టాక్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మెనూను కచ్చితంగా అమలు చేయాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఫుడ్ కమిషన్ సభ్యుడు లక్ష్మిరెడ్డి ఆదేశించారు.



విద్యార్థిని లతో మాట్లాడుతున్న ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి

# గ్రామాలలో విచ్చల విడిగా బెల్టు షాపులు

**- మండల కేంద్రంలో ఉదయం 4:00గంటలకే మద్యం అమ్మకాలు - బెల్టుషాపులను మూసి వేయాలి..లేకుంటే ధర్నాలు చేస్తాం - నియోజకవర్గ సమన్వయ కర్త మాజీ మంత్రి సాకే శైలజానాథ్**



హామాలీ రామదాసు భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి సాకే శైలజానాథ్

**శింగనమల, జులై 16 ప్రభాతవార్త**

నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో విచ్చల విడిగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ సమన్వయ కర్త, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, ఎక్సైజ్ ఎస్ఐ పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం మద్యానికి బానిసై మృతి చెందిన హమాలీ రామదాసు భౌతిక కాయాన్ని మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయ కర్త సాకే శైలజానాథ్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో విచ్చల విడిగా కొనసాగుతున్న అక్రమ బెల్టు షాపుల వ్యవహారంపై ఎక్సైజ్ ఎస్ఐని గురువారం కలిసి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో యువత, కూలీలు ఈ అక్రమ మద్యం విక్రయాల వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే అధికారులు ప్రత్యేక చర్యలను తీసుకుని బెల్టుషాపులను పూర్తిగా నిర్మూలించాలన్నారు. మండల కేంద్రంలో ఉదయం 4:00-5:00 గంటలకే బెల్టు షాపులు తీస్తూ మద్యం విక్రయిస్తున్నారని, ఈ మద్యం వల్ల సమయపాలన పాటించకుండా ఎక్కువ మోతాదులో సేవించడం వల్ల మద్యానికై మృతి చెందడం వల్ల కుటుంబ సభ్యులు అనాధలు అవుతున్నారని, ప్రాణాలు కోల్పోయిన వారికి ఈ రోజు అండగా నిలిచేది ఎవరు, వారి జీవితానికి బాధ్యత ఎవరిదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలను నిర్మూలించి ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజల ఆరోగ్యం, భద్రతతో రాజీ పడే పరిస్థితిఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని, అధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకుని బెల్టు షాపులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎక్సైజ్ అధికారులు విఫలమైతే బెల్టు షాపుల ఎదుట పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని, అవసరమైతే సంబంధిత ఎక్సైజ్, పోలీస్‌స్టేషన్ ఎదుట కూడా నిరసన కార్యక్రమాలకు దిగుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఎక్సైజ్ పోలీస్ అధికారులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి సాకే శైలజానాథ్

## ఘనంగా మారెమ్మ దేవత ఊరేగింపు

అగళి, జూలై 16 ప్రభాతవార్త



మారెమ్మ దేవతను ఊరేగిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని ఆర్‌జి హల్లి గ్రామస్తులు నూతనంగా మారెమ్మ దేవత ఉత్సవ విగ్రహాన్ని తయారు చేయించారు. అన్ని రకాల పూజలతో, అభిషేకాలతో గురువారం అగళి పుర వీధుల్లో ఊరేగించారు. మారెమ్మ దేవతను వివిధ రకాల పూలతో, ఆభరణాలతో చూడ ముచ్చటగా అలంకరించారు. మేళ తాళాలతో, డప్పు వాయిద్యాలతో అగళి పుర వీధుల్లో ఊరేగించి ఎంతో ఉత్సాహంతో, సంతోషంతో దేవతను ఆర్‌జి హల్లి గ్రామంలోకి భక్తి శ్రద్దలతో తీసుకెళ్లారు. ఈ నెలలో పెద్ద ఎత్తున మారెమ్మ దేవత జాతరను ఆర్‌జి పల్లిలో నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## నేటి నుండి డ్రిప్పు స్ప్రింక్లర్స్, వారోత్సవాలు

అమరాపురం జూలై 16 ప్రభాతవార్త



పరిశీలిస్తున్న ఏపీఎంఐపీ అధికారి దృశ్యం

మడకశిర డివిజన్ పరిధిలోని రైతులకు ఏ.పీ.యం.ఐ.పీ. ద్వారా 2026 27 వ ఆర్థిక సంవత్సరానికి గాను, డ్రిప్పు మరియు స్ప్రింక్లర్స్ కావలసిన రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఈనెల 20 నుండి 25 వరకు ఆయా రైతు సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి సత్యసాయి జిల్లా ఏ.పీ.యం.ఐ.పీ.ప్రాజెక్టు డైరెక్టర్ దేవానంద్ కుమార్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు ఏపీఎంఐపీ ఎం ఐ ఏ ఓ మడకశిర డివిజన్ అధికారి జీఎన్ నరసింహప్ప తెలిపారు. నేటి నుండి డ్రిప్పు మరియు స్వింక్లర్స్ వారోత్సవాలు వారం రోజులపాటు జరుపుకున్నట్లు యం. ఐ. ఏ. ఓ.జి.యన్. నరసింహప్ప తెలియజేయడం జరిగినది. కావున ఆయా రైతు సేవ కేంద్రాల పరిధిలోగల రైతులు తప్పకుండా విచ్చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలియజేయడమైనది.ఇందుకు సంబంధించి1బి,యఫ్.యం. బి. స్కెచ్, పొలంచెక్కుబందిసర్టిఫికెట్, ఆధార్ కార్డు,బ్యాంకు పాస్ పుస్తకం , ఎస్సీ ఎస్టీ కులానికి చెందిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం నందు 5 ఎకరంల వరకు మాత్రమే కలిగిన రైతులకు 100 శాతం సబ్సిడీ ప్రభుత్వం ద్వారా ఇస్తున్నట్లు, కావునా కుల ధ్రువీకరణ పత్రము తీసుకొని రావలసిందిగా తెలిపారు. అలాగే ఆటోమేషన్ కావలసిన రైతులు కూడా రైతు సేవా కేంద్రాలలోనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎం ఐ ఏ ఓ, జి ఎన్ నరసింహప్ప తెలియజేసినారు. మరిన్ని వివరాలకు 7995010074 ఫోన్ నెంబర్ తో సంప్రదించాలని ఆయన కోరారు.

## షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికైన కేజీబీవీ 10వ తరగతి విద్యార్థిని

అమరాపురం జూలై 16 ప్రభాతవార్త



అవార్డుకు ఎంపికైన విద్యార్థిని

మండల కేంద్రంలోని అమరాపురం కస్తూరిబా గాంధీ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన జి లావణ్య అనే విద్యార్థిని ప్రభుత్వం అందించే షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికైనట్లు కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ అనిత తెలిపారు. పదవ తరగతి పరీక్షలైందు 600 మార్కులకు గాను 552 మార్కులు కేజీబీవీ విద్యార్థిని జి లావణ్య సాధించినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా త్వరలో విజయవాడలో అవార్డు తీసుకుపోతున్న విద్యార్థినిని ప్రిన్సిపాల్ అనిత మరియు పాఠశాల బోధన సిబ్బంది జానకి, లతా, సుజాత, స్వాతి,శాంతిప్రియ తదితరులతోపాటు బోదనీతర సిబ్బంది అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన అవార్డులను స్వీకరించాలని వారు విద్యార్థిని లావణ్య కు ఆశీస్సులు అందించారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఈఓలు

హిందూపురం టౌన్ జూలై 16 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని గురువారం హిందూపురం మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, ప్రకాష్, తదితరులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఎంఈఓ గంగతో మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నట్లు విద్యార్థుల ద్వారా తెలుసుకున్నామని, విద్యార్థులకు పాఠశాల లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎస్,ఓకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. మధ్యాహ్నం భోజనాన్ని విద్యార్థులకు మెనూ ప్రకారం ఇవ్వాలని తెలిపినట్లు ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ సుధాకర్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు ఆడపిల్లల రక్షణపై అవగాహన కల్పించిన యస్ఐ సాయికుమార్



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం జులై 16 ప్రభాతవార్త

జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బ్రహ్మసముద్రం మండలం లోని అంబేద్కర్ గురుకుల రెసిడెన్షి యల్ పాఠశాలను బ్రహ్మసముద్రం ఎస్ఐ సందర్శించి విద్యార్థులతో అవ గాహన సమావేశం నిర్వహించ డం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి నులకు సూచిస్తూ మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల నివారణ, ఈవ్ టీజింగ్, బాల్య వివాహాల దుష్పరిణామాలు, శక్తి యాప్ వినియోగం, సైబర్ నేరాల నుంచి రక్షణ, అత్యవసర సేవలైన డయల్ 100/112, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి అప్రమ త్తంగా ఉండి ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులను లేదా అత్యవ సర సేవలను సంప్రదించాలని సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో యస్ ఐ సాయికుమార్. పాఠశాల సిబ్బంది. విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సురేంద్రబాబు సమక్షంలో వై.పి. రమేష్ జన్మదిన వేడుకలు

"కార్యకర్తలపై నిరాధార ఆరోపణలు చేయొద్దు... కాలమే అన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతుంది"

కుటుంబ బాధ్యతల దృష్ట్యా రాజకీయాలకు విరామం తీసుకోవాలని నిర్ణయం

జన్మదిన వేడుకల్లో మనసులోని వేదన, ఆవేదనను పంచుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్



ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న మున్సిపల్ మాజీ చైర్మన్, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై.పి. రమేష్

కళ్యాణదుర్గం, జూలై 16 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం మున్సిపాలిటీ తొలి చైర్మన్‌గా సేవలందించి, పట్టణ అభివృద్ధిలో తనదైన ముద్ర వేసిన వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై.పి. రమేష్ తన జన్మదిన వేడుకలను స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సమక్షంలో అభిమానులు, పార్టీ నాయకుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రయాణం, వ్యక్తిగత పరిస్థితులు, ఇటీవలి పరిణామాలపై ఆయన హృదయపూర్వకంగా స్పందించారు. గ్రామస్థాయి కార్యకర్తగా ప్రారంభమైన తన రాజకీయ ప్రస్థానం మున్సిపల్ చైర్మన్, అనంతరం వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ స్థాయికి చేరుకునే వరకు పార్టీ కోసం నిబద్ధతతో పనిచేశానని ఆయన గుర్తుచేశారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలతో కలిసి ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నానని, తన వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరికీ శక్తి మేర సహాయం చేయడమే తన ధ్యేయమని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో కొందరు తనపై, తన రాజకీయ వైఖరిపై అవాస్తవ ప్రచారాలు చేయడం తీవ్ర మనస్తాపానికి గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తిగత కారణాలతో కుటుంబ భవిష్యత్తు దృష్ట్యా బెంగళూరులో స్థిరపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఆ కారణంగా కొన్ని పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాల్సి వచ్చిందని వివరించారు. అలాంటి పరిస్థితులను అర్థం చేసుకోకుండా పనిచేసిన కార్యకర్తలపై నిరాధార విమర్శలు చేయడం బాధాకరమని అన్నారు. రాజకీయాల్లో పనిచేసే ప్రతి కార్యకర్త ముందుగా తన కుటుంబ బాధ్యతలను నిర్వర్తించాలని, అనంతరం పార్టీ కోసం కృషి చేయాలని సూచించారు. తాను రాజకీయాల నుంచి విరామం తీసుకోవాలని నిర్ణయించుకున్నప్పటికీ పార్టీపై తనకున్న అభిమానం, కార్యకర్తలపై ప్రేమ ఎప్పటికీ తగ్గదని స్పష్టం చేశారు. "కాలం ఎంతో బలమైనది... విలువైనది. ఈరోజు వచ్చే అపోహలు, ఆరోపణలకు కాలమే సరైన సమాధానం చెబుతుంది" అంటూ తన ప్రసంగాన్ని ముగించారు. చివరగా తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులందరికీ వై.పి. రమేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



అభిమానులు, పార్టీ నాయకులను ఉద్దేశించి భావోద్వేగంగా ప్రసంగిస్తున్న వై.పి. రమేష్

## బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ

బ్రహ్మసముద్రం జులై 16 ప్రభాతవార్త



తనిఖీల నిర్వహిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మండల కేంద్రం లోని బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఫుడ్ కమిషనర్ మెంబర్ లక్ష్మీరెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల స్టోర్ రూమ్ ను పరిశీలించి అందులోని సరుకుల యొక్క నాణ్యత ప్రమాణాలు లో పించాయని సరుకులు సరఫరాచేయు కాంట్రాక్టర్ ఏజెన్సీ పై ఆగ్రహం వ్యక్తపరుస్తూ వి ద్యార్థులకు కు అందించు భోజనంలో నాణ్యత పాటిస్తూ రుచి శుభ్రత పాటించాలని సిబ్బందికి తెలియ చేసారు ఈకార్యక్రమంలో ఫుడ్ కమిటి మెంబర్ లక్ష్మి రెడ్డి.విజిలెన్స్ అధికారులు.జి సి డి ఓ.కవిత. తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి వైద్య పరీక్షలు

హిందూపురం టౌన్ జూలై 16 ప్రభాతవార్త



వైద్య పరీక్షల నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం మున్సిపాలిటీ, చైతన్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం హిందూపురం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో కార్మికులకు బిపి, షుగర్, సిఫిలిస్, తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. మున్సిపల్ కార్మికులు విధులు నిర్వహించే సమయంలో తగి న జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో ము న్సిపల్ కమిషనర్ మల్లికార్జున, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ క్రాంతికు మార్, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, కేశవ, చైతన్య స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ సమత, ప్రాజెక్టు మేనేజర్ తిప్పేస్వామి, ఏఎన్ఎం మంజుల, చైతన్య సంస్థ సిబ్బంది మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రవితేజ కుటుంబానికి ఎల్ఐసి బెనిఫిట్స్



రవితేజ కుటుంబ సభ్యులకు ఎల్ఐసి పాలసీ క్లైమ్ అందజేస్తున్న అధికారులు

హిందూపురం జూలై 16 ప్రభాతవార్త

హిందూపురం పట్టణానికి చెందిన సెల్‌ఫోన్ల వ్యాపారి నల్లపేట రవితేజ ఇటీవల వియత్నాంలో జరిగిన బోటు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. అయితే మృతుడు బ్రతికున్నప్పుడు ఎల్ఐసి పాలసీ చేసి ఉండ డంతో మృతుని కుటుంబ సభ్యులకు నిబంధనల ప్రకారం ఎల్ఐసి అధికారు లు పాలసీ మేరకు రావాల్సిన క్లెయిమ్ను గురువారం రవితేజ కుటుంబ స భ్యులను కలిసి ఆ మొత్తాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మోహన్ నాయక్, డెవలప్మెంట్ ఆఫీసర్ రామకృష్ణ, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ విష్ణువర్ధన్, సిబ్బంది వినయ్, మధుసూదన్, ఏజెంట్ కదిరప్ప, మోహన్, రామచంద్ర గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించండి : బాబు

రాయదుర్గం జూలై 16 ప్రభాతవార్త

రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుడు బి వెంకటరమణ ప్రభుత్వాన్ని కోరారు గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పథకాన్ని తనిఖీ చేశారు ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ కళాశాలలోబత్రూమ్స్ లు తక్కువగా ఉండటం ముఖ్యంగా ఆర్వో ప్లాంట్ రిపేరి లో ఉండటంవల్ల తాగునీటికి విద్యార్తులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు జిల్లాలో అనంతపురం తర్వాత రాయదుర్గం రెండో కోలేజీ గా గుర్తింపు ఉందన్నారు కళాశాల గోడపై మధ్యాహ్న భోజన మెనూ చార్ట్ మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని రికార్డులను తనిఖీ చేశారు. అన్నం, పప్పు, కూరగాయలు తాజాగా ఉన్నాయా? నాణ్యమైన బియ్యం వాడుతున్నారా? గుడ్లు, చిక్కీలు సక్రమంగా ఇస్తున్నారా అని స్వయంగా పరిశీలించారు. తాగునీటి సదుపాయం పరిశుభ్రంగా ఉన్నాయా అని ఆరా తీశారు తనిఖీ సమయంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ లక్ష్మీ మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులతో విద్యార్థులకు నాణ్యతా లోపించకుండా మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఇండియన్ యాక్ట్ అవేర్నెస్ వలంటీరి ఆర్గనైజేషన్ సభ్యులు ఎస్ కె అబ్దుల్లా కె కృష్ణారెడ్డిలు పొలగున్నారు.

## పెండింగ్ డీఏ, సరెండర్ లీవ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

ట్రెజరీ అధికారికి ఏపీటీఎఫ్-1938 కళ్యాణదుర్గం జోన్ వినతి

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎస్టీవో హామీ



ట్రెజరీ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఏపీటీఎఫ్-1938 కళ్యాణదుర్గం జోన్ నాయకులు

కళ్యాణదుర్గం, జూలై 16 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం, కంబదూరు ట్రెజరీల పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం (డీఏ) బకాయిలు, సరెండర్ లీవ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని ఏపీటీఎఫ్-1938 కళ్యాణదుర్గం జోన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కళ్యాణదుర్గం సబ్ ట్రెజరీ కార్యాలయంలో సబ్ ట్రెజరీ అధికారికి వినతిపత్రం సమర్పించారు. వినతి పత్రంలో ఉపాధ్యాయులకు 2018 జూలై నుంచి 2019 డిసెంబర్ వరకు 30 నెలలకు సంబంధించిన మూడు విడతల డీఏ బకాయిలు, అలాగే 2019 జనవరి నుంచి 2021 జూన్ వరకు మరో 30 నెలలకు సంబంధించిన మూడు విడతల డీఏ బకాయిలు కలిపి మొత్తం ఆరు విడతల బకాయిలు ఇప్పటికీ అందలేదని పేర్కొన్నారు. ఈ బకాయిలు చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని వివరించారు. పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలతో పాటు సరెండర్ లీవ్ బిల్లులను కూడా అత్యవసరంగా మంజూరు చేయాలని కోరారు. అలాగే సీఎఫ్ఎంఎస్ (దినీలీళీ)లో పేరు, జనన తేదీ, ఉద్యోగి వివరాలు, బ్యాంకు ఖాతా మార్పులు వంటి సవరణలకు సంబంధించిన దరఖాస్తులు వివిధ కారణాలతో పదేపదే తిరస్కరణకు గురవుతున్నా యని ఆందోళన వ్యక్తం చేశారు.దీనివల్ల ఉపాధ్యాయులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని, సాంకేతిక సమస్యలను పరిష్కరించి సంబంధిత రిక్వెస్టులను వేగంగా పూర్తి చేసేలా అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపై స్పందించిన సబ్ ట్రెజరీ అధికారి, సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, పెండింగ్ అంశాల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్-1938 కళ్యాణదుర్గం జోన్ అధ్యక్షుడు యు. నాగరాజుతో పాటు కళ్యాణదుర్గం అధ్యక్షుడు కృష్ణ, బ్రహ్మసముద్రం మండల అధ్యక్షుడు మహేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సోమశేఖర్, సెట్టూరు మండల అధ్యక్షుడు ముదిరాజు వన్నూరు స్వామి, ప్రధాన కార్యదర్శి మురళి, కంబదూరు నాయకుడు సుధాకర్, సీనియర్ నాయకులు బి. వెంకటేశులు, చెన్నకేశవులు, కృష్ణ, దామోదర్, అసోసియేట్ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి, సిద్ధ గంగప్ప, సహాయ కార్యదర్శులు లక్ష్మణస్వామి, అన్వర్, రామకృష్ణ, నాగేశన, నాగభూషణ, శ్రీనివాసులు, రంగనాథ్, రామస్వామి తదితర నాయకులు, ఆరు మండలాల ఉపాధ్యాయ ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల న్యాయమైన హక్కులు సాధించే వరకు ఏపీటీఎఫ్-1938 కళ్యాణదుర్గం జోన్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని, ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పరిష్కారానికి ముందు వరుసలో నిలుస్తామని స్పష్టం చేశారు.

## సమాజ నిర్మాణానికి కులవివక్ష నిర్మూలన అవసరం

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి ప్రవీణ్‌కుమార్



మాట్లాడుతున్న ఫిరంగి ప్రవీణ్‌కుమార్

చిలమత్తూరు, జూలై 16 ప్రభాతవార్త

కులవివక్ష, అంటరానితనం లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలోని దళిత కాలనీలో సామాజిక శంఖారావం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సర్వేలో ఆయన లక్ష్మీనారాయణతో కలిసి పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో స్మశానవాటిక లేకపోవడం, డ్రైనేజీలు అధ్వాన్నంగా ఉండటం, మౌలిక వసతుల కొరత వంటి సమస్యలను ప్రజలు వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఫిరంగి ప్రవీణ్‌కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ శెట్టిపల్లి దళిత కాలనికి శ్మాశనవాటిక లేక చెరువులో దహన సంస్కారాలు చేస్తున్నారన్నారు. కాలనీలో మురికి కాలువలు లేక ఎక్కడికక్కడే మురుగునీరు నిలిచిపోయి దోమలు ఈగల పెరిగిపోయి పిల్లలు రోగాలతో బాధపడుతున్నారన్నారు. సిసి రోడ్లు లేక దళితులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, దళితుల సమస్యలు ఒక్క వర్గానివి కావని, అవి సమాజం మొత్తానికి సంబంధించినవన్నారు. సామాజిక న్యాయం సాధించాలంటే గ్రామాల్లో కులవివక్షకు తావులేకుండా ప్రతి ఒక్కరూ ఐక్యంగా నిలవాలని, దళిత కాలనీల్లో మౌలిక వసతులు కల్పించి పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సామాజిక శంఖారావం కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేసి కులవివక్ష రహిత సమాజ నిర్మాణానికి తోడ్పడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దళిత కాలనీవాసులు గంగాధర్, ఆంజనేయులు, అనిల్, మూర్తి, నాగప్ప, లక్ష్మయ్య, రాధమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

- లేపాక్షి మండలం ఇందిరమ్మ కాలనీలో నేతల పర్యటన

- వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



ట్యాంక్ వద్ద నిల్వ ఉన్న మురుగునీటిని పరిశీలిస్తున్న నాయకులు

లేపాక్షి, జూలై 16 ప్రభాతవార్త

లేపాక్షి మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతులు కల్పించి, తక్షణమే డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఫిరంగి ప్రవీణ్‌కుమార్, జిల్లా కమిటీ సభ్యులు నరసింహప్ప, లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. కాలనీలో నెలకొన్న సమస్యలపై గురువారం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పర్యటించి, స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ కాలనీ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిల్వ ఉన్న మురుగునీటి వల్ల దోమలు చేరి కాలనీవాసులు రోగాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.


వీధిలైట్లు లేవు..చెట్లకే కరెంట్ తీగలు..!

కాలనీలో కనీస మౌలిక వసతులైన వీధిలైట్లు కూడా లేకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నాయకులు తెలిపారు. విద్యుత్ స్తంభాలు సరిగా లేకపోవడంతో కరెంట్ తీగలను చెట్లకు కట్టడంతో ప్రమాదకర పరిస్థితి ఇక్కడ నెలకొందని వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి ఇందిరమ్మ కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ లైన్లు సరిచేయాలని, డ్రైనేజీలు, వీధిలైట్లు ఏర్పాటు చేసి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణతో పాటు కాలనీవాసులు రాధమ్మ, ఆదిలక్ష్మమ్మ, లక్ష్మీదేవమ్మ, దేవమ్మ, రామాంజనమ్మ, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## 24 వరకు ఓటర్ల ఇంటింటి సర్వే గడువు పొడిగింపు

- మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలు సేకరించాలి

- బిఎల్ఓలను ఆదేశించిన తహశీల్దార్ సౌజన్యలక్ష్మి



బిఎల్ఓలతో సమావేశం నిర్వహిస్తున్న తహశీల్దార్ సౌజన్యలక్ష్మి

లేపాక్షి, జూలై 16 ప్రభాతవార్త

ప్రత్యేక సంక్షిప్త ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా బూత్ స్థాయి అధికారులు నిర్వహించే ఇంటింటి సర్వే గడువును ఈ నెల 24వ తేదీ వరకు పొడిగించినట్లు తహశీల్దార్ సౌజన్యలక్ష్మి వెల్లడించారు. గురువారం జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఇప్పటివరకు మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలను సేకరించేందుకు బిఎల్ఓలు మరోసారి వారి ఇళ్లను సందర్శించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ ద్వారా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అభ్యంతరాలపై ప్రత్యేక విచారణ :

సమావేశంలో భాగంగా బిఎల్ఓలు, బిఎల్ఏలతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ల జాబితాలో నమోదైన మృతులు, ఒకే పేరుతో రెండు చోట్ల ఉన్న ఓటర్లు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్ల వివరాలను బిఎల్ఏలకు తెలియజేయాలన్నారు. ఈ వివరాలపై ఏవైనా అభ్యంతరాలు లేదా ఫిర్యాదులు వ్యక్తమైతే వాటిపై బిఎల్ఓలు మరొక్కసారి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సూపర్‌వైజర్లు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, బిఎల్ఓలు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమస్యలు తీరని మండల సర్వసభ్య సమావేశం..

అధికారులపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం

త్రాగునీరు, రోడ్లు, విద్యుత్, వ్యవసాయం, రవాణా సమస్యలపై సభ్యుల నిలదీ

ప్రతి సమావేశంలో అదే హామీలు.. కానీ సమస్యలు మాత్రం యథాతథం అంటూ మండిపాటు

శెట్టూరు జూలై 16 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ మంజునాథ్

మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సమస్యల పరిష్కారంపై తీవ్ర అసంతృప్తి మధ్య సాగింది. గ్రామాల్లో నెలకొన్న త్రాగునీటి కొరత, దెబ్బతిన్న రహదారులు, అసంపూర్తి భవనాలు, తరచూ విద్యుత్ అంతరాయాలు, రైతులు ఎదుర్కొంటున్న వ్యవసాయ సమస్యలు, గ్రామీణ రవాణా ఇబ్బందులపై ప్రజాప్రతినిధులు ఆయా శాఖల అధికారులను తీవ్రంగా నిలదీశారు. మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించడం లేదని, ప్రతి సమావేశంలో



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ మంజునాథ్

సమస్యలను ప్రస్తావించినా చర్యలు కనిపించడం లేదని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. అనేక గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడం లేదని, రోడ్లు అధ్వాన్నంగా మారినా మరమ్మతులు చేపట్టకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సభ్యులు పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, వ్యవసాయానికి అవసరమైన సేవల్లో లోపాలు, గ్రామీణ రవాణా సమస్యలపై కూడా అధికారులను ప్రశ్నించారు. సమావేశంలో అధికారులు స్పందిస్తూ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అయితే హామీలకే పరిమితం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో జిలాని భాష, ఎంపీపీ లక్ష్మీదేవి, జడ్పీటీసీ మంజునాథ్, వైస్ ఎంపీపీ చెవుల కృష్ణప్ప, సోమనాథ్ రెడ్డి, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

03ATP27.qxd:03ATP27.qxd 17/07/26 10:53 PM Page 1



# రైతులు మినుము, పెసల పంటలను వేసుకోవాలి

**జేడీ ఏ సాల్ రెడ్డి. ఏవో వెంకట కుమార్**



రైతులు వేసిన పంటలను పరిశీలిస్తున్న జేడీఏ

**అనంతపురం రూరల్, జులై 16 ప్రభాతవార్త**

జిల్లా వ్యవసాయ అధికారి సాల్ రెడ్డి అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామం లో పర్యటించి వర్షాధారంగా సాగు చేసినటువంటి వేరుశనగ కంది మరియు ప్రకృతి వ్యవసాయం కింద సాగు చేసినటువంటి పీఎండీఎస్ పొలాలను సందర్శించి రైతులకు సూచనలు ఇవ్వడం జరిగింది వర్షాభావ పరిస్థితి ఉన్నందువలన రైతులు సరైనటువంటి వర్షాల కోసం వేచి చూసి వచ్చిన తర్వాత తక్కువ పంట కాలవ్యవధి కలిగినట్టు మినుములు పెసలు అలసంద పంటలు కందిలో అంతర పంటగా సాగు చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఖరీఫ్2026వసంవత్సరానికి సంబంధించి పంటల బీమాను మీ సేవలో నమోదుచేసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగినది వాతావరణ ఆధారిత పంటల బీమా కింద పత్తి మరియు వేరుశనగ పంటలు ఫసల్ బీమా కింద కంది పంటను నమోదు చేసుకోవాల్సిందిగా రైతులకు తెలియజేయశారు.

# పంటల బీమాపై బ్యాంకు మేనేజర్లతో సమావేశం



బ్యాంకు మేనేజర్లతో వ్యవసాయ అధికారి సమావేశం

**గార్లదిన్నె, జూలై 16, ప్రభాత వార్త**

పంటల బీమా పథకం అమలుపై గార్లదిన్నె మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు, కెనరా బ్యాంకు మేనేజర్లతో గురువారం సమావేశమయ్యారు. పంట రుణాలు తీసుకున్న రైతుల బీమా ప్రీమియాన్ని సంబంధిత బ్యాంకులు రైతుల ఖాతాల నుంచి నేరుగా మినహాయిస్తాయని తెలిపారు. రుణం తీసుకోని రైతులు ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు, భూ సంబంధిత పత్రాలు, స్వీయ ధ్రువీకరణ పత్రంతో సమీప మీ సేవా/సీఎస్సీ కేంద్రాల్లో ప్రీమియం చెల్లించి పంటల బీమాకు నమోదు చేసుకోవచ్చని వివరించారు. అన్ని పంటలకు పంటల బీమా నమోదు గడువును ఈ నెల 31వ తేదీ వరకు, వరి పంటకు మాత్రమే ఆగస్టు 15వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. అర్హులైన రైతులు గడువులోపు నమోదు పూర్తి చేసి ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, జులై 16 ప్రభాతవార్త**

పార్నపల్లి గ్రామము సాయి బాబా గుడి పేద బ్రాహ్మణ పూజారి దంపతులు కొలిమిగుండ్ల శ్రీనాథ్ కుమారుడు కొలిమిగుండ్ల పురుషోత్తం వయస్సు 3 సంవత్సరాలు డెంగీ మలేరియా ప్లేట్ లెట్ కౌంట్ బాగా తగ్గి ఫిట్స్ రావడంతో ఆర్థిక ఇబ్బందుల వల్ల చాలా ఇబ్బంది పడుతున్నాడు. అనంతపురం హరిణి హాస్పిటల్‌లో ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నాడు. దాదాపు రూ.20,000 ఖర్చు అవుతుంది అన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో వైద్యఖర్చుల నిమిత్తం రూ.11,000 ప్రెసిడెంట్ చంద్రశేఖర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ అధ్యక్షులు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి మహబూబ్ బాషా, ఉపాధ్యక్షులు నారబోయినశంకర్, సభ్యులు వెంకట్రామయ్య శివశంకర్, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బండి నారాయణ స్వామికి డాక్టరేట్ ప్రధానం

**అనంతపురం న్యూటౌన్ జులై 16 ప్రభాతవార్త**



డాక్టరేట్ పొందనున్న బండి నారాయణ స్వామి

ప్రముఖ జియాలజిస్టు, ఆర్ట్స్ కళాశాల మాజీ అతిథి అధ్యాపకులు డాక్టర్ బండి నారాయణ స్వామికి డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ మేరకు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి అధ్యాపక బృందం ఓ ప్రకటన విడుదల చేశారు. బండి నారాయణ స్వామి తాను ఎంచుకున్న అంశం "రిమోట్ సెన్సింగ్ అండ్ జీఐఎస్ అప్లికేషన్స్ ఇన్ ఎవల్యూషన్ ఆఫ్ డోలమైట్ రిసోర్సెస్ ఇన్ సమ్ పార్ట్స్ ఆఫ్ అనంతపూర్ డిస్ట్రిక్ట్, ఆంధ్రప్రదేశ్, ఇండియా" అనే అంశంపై పరిశోధన చేసారు. భూగర్భ శాస్త్ర (జియాలజీ) విభాగం నుండి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్.డి) డిగ్రీ పొందేందుకు బండి నారాయణ స్వామి అర్హులని ఉత్తర్వులను డాక్టర్ బి.రాజమాణిక్యం పరీక్షల నియంత్రణాధికారి ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. బండి నారాయణ స్వామికి డాక్టరేట్ ప్రదానం పట్ల ఆయన స్నేహితులు అధ్యాపకులు, విశ్వవిద్యాలయ బృందం హర్షం వ్యక్తం చేశారు. గతంలో అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో దశాబ్దం పాటు జియాలజీ విభాగంలో అధ్యాపకులుగా పనిచేసిన విషయం తెలిసిందే.

# రోడ్డుపై షెడ్డు పొగతో ప్రజలకు ఇబ్బందులు

**గార్లదిన్నె, జులై 16,ప్రభాత వార్త**



← స్వీట్స్ దుకాణం నుంచి వెలువడుతున్న దట్టమైన పొగ దృశ్యం

కల్లూరు గ్రామంలోని నీలం సంజీవరెడ్డి ప్రధాన కూడలి వద్ద రహదారిని ఆక్రమించి రేకుల షెడ్డు ఏర్పాటు చేసి స్వీట్స్ దుకాణం నిర్వహిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. దుకాణం నుంచి వెలువడుతున్న దట్టమైన పొగతో ప్రయాణికులు, స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. రహదారి ఆక్రమణ తొలగించాలని పంచాయతీ కార్యదర్శి పలుమార్లు హెచ్చరించినా ఫలితం లేకపోయిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఆక్రమణలు తొలగించి, పొగ కాలుష్యంపై విచారణ జరిపి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు.

# మానవ హక్కులకు భంగం కలిగితే.. బాధితులకు అండగా జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి

**- డాక్టర్ బి.ఎస్ కృష్ణారెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న డా.బి.ఎస్.కృష్ణారెడ్డి

**అనంతపురం, జులై 16 ప్రభాతవార్త బ్యూరో**

మానవ హక్కులకు భంగం కలిగితే.. బాధితులకు అండగా జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి నిలుస్తుందని జాతీయ ఉపాధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షుడు డా.బిఎస్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. నగరంలోని రాష్ట్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో బిఎస్ కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యచరణను వివరించారు. ఈ సమావేశంలో జాతీయ అధికార ప్రతినిధి కాంతి జాన్ వెస్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొఠారి విక్టర్ డేనియల్, రాష్ట్ర కో కన్వీనర్ విల్సన్, రాయలసీమ జోనల్ అధ్యక్షుడు గుమ్మనూరు నాగార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి దినేష్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వనం-మనంలో భాగంగా చెట్లు నాటడం, అదే రోజు రాష్ట్ర సదస్సు ఏర్పాటు చేయడం, జాతీయ ఉపాధ్యక్షుడు రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణారెడ్డి జూలై 26వ తేదీ నుంచి అందరికి అందుబాటులోకి రానున్నారు కావున అనంతపురం, సత్యసాయి జిల్లాలలో నెలలో ఒకటి లేక రెండు నియోజకవర్గాల్లో జాతీయ, రాష్ట్ర నాయకులతో పర్యటన, త్వరలో ఉమ్మడి జిల్లా సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయడం, జిల్లా, నగర అధ్యక్షుల మార్పు చేసి అన్ని నియోజకవర్గాల కమిటీలలో ఖాళీగా ఉన్న స్థానాలు భర్తీ చేయడం, అన్ని నియోజకవర్గాల్లో యాక్టివ్‌గా ఉన్న వారిని కొనసాగిస్తూ ఇన్ యాక్టివ్ సభ్యులను తొలగిస్తూ వారి స్థానాల్లో కొత్త వారికి అవకాశం ఇవ్వడం తదితర అంశాలపై చర్చించారు.

# 19న ఇండస్ హాస్పిటల్ ప్రారంభోత్సవం



మాట్లాడుతున్న డాక్టర్లు

**అనంతపురం కల్చరల్, జులై 16 ప్రభాతవార్త**

ఆర్థో పెడిక్‌కు సంబంధించి అత్యాధునిక సౌకర్యాలతో ఈ నెల 19వ తేదీన నగరంలోని బళ్లారి రోడ్డులోని టీవీఎస్ షోరూం పక్కన ఇండస్ హాస్పిటల్ ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు చీఫ్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ మదన్ కుమార్ రెడ్డి ఎం.ఎస్ (అర్థో), మేనేజింగ్ డైరెక్టర్ స్నేహ రెడ్డి (ఎం.బీ.ఏ సీఎఫ్‌ఏ) తెలిపారు. ఇండస్ట్ హాస్పిటల్లో గురువారం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆర్థోపెడిక్ విభాగాలతో అత్యాధునిక సదుపాయాలను ఏర్పాటు చేశామన్నారు. ఇతర ఆసుపత్రుల్లో మోకాళ్ళ మార్పిడి చేయడానికి దాదాపు 3 లక్షల వరకు ఖర్చు అవుతుందని ఇండస్ ఆసుపత్రిలో ప్రజలకు అందుబాటుగా ఉండే ధరకు మాత్రమే మోకాలు మార్పిడి ఆపరేషన్ చేస్తామన్నారు. ఇండియాలోనే ప్రముఖ ఆసుపత్రిలో విధులు నిర్వహించిన అనుభవం డాక్టర్ మదన్ కుమార్ రెడ్డికి ఉందన్నారు. ఆర్థోపెడిక్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారికి శాశ్వత పరిష్కారం అందుతుందన్నారు. డాక్టర్ మదన్ కుమార్ రెడ్డి భారత దేశంలోనే మోకాలి కిష్టకు అత్యంత ప్రసిద్ధి చెందిన సన్ షైన్ హాస్పిటల్‌లో ఫెలోషిప్ పూర్తి చేశారన్నారు. అనంతపురం జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మదన్ కుమార్ రెడ్డి, స్నేహ రెడ్డిలు కోరారు.

# అక్రమ మద్యం రవాణా అరికట్టేందుకు తనిఖీలు ముమ్మరం చేయండి

**-అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎం.వెంకటేశ్వర్లు**



వేలం వేసిన టాటా సుమో వాహనంవద్ద ఎక్సైజ్ అధికారులు

**ఉరవకొండ, జూలై 16 ప్రభాతవార్త**

కర్నాటక ప్రాంతం నుంచి అక్రమ మద్యం రవాణాను అరికట్ట డానికిగాను వాహ నాల తనిఖీలను ముమ్మరం చేయా లని అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్



విడపనకల్లు చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎం.వెంకటేశ్వర్లు

ఎక్సైజ్ సూపరిం టెండెంట్ ఎం.వెం కటేశ్వర్లు ఆదేశిం చారు. గురువారం ఆయన ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని రాష్ట్ర సరిహద్దులోని విడపనకల్లు, డోనేకల్లు ఎక్సైజ్ చెక్‌పోస్టులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఈఎస్ ఎం.వెంకటేశ్వర్లు అధికారులతో మాట్లాడుతూ కర్నాటక ప్రాంతం నుంచి వచ్చే ప్రతిఒక్క వాహనాలను పకడ్బందీగా తనిఖీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చెక్‌పోస్టుల అధికారులు శ్రీరాములు, శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

**జప్తు చేసిన టాటా సుమో వాహన వేలం ఖరారు :** ఎక్సైజ్ కేసులో పట్టుబడి ప్రభుత్వానికి జప్తు కాబడిన టాటా సుమో వాహన వేలం సజావుగా కొనసాగింది. గురువారం ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణంలో అనంతపురం అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎం.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించారు. వాహనాన్ని 71,980 రూపాయలకు బిడ్డర్ కొనగోలు చేశారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రవిచంద్ర, ఈఎస్‌టీఎఫ్ ఇన్‌స్పెక్టర్ జయనాథ్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# రెండవ రోజు రైతు రక్షణ యాత్ర



మాట్లాడుతున్న రైతు రక్షణ సమితి అధ్యక్షుడు యాదల్ల రాజేష్

**నంబులపూలకుంట, జులై 16 ప్రభాతవార్త**

ఎన్‌పీ కుంట మండలంలో దశాబ్దాలుగా సాగులో ఉన్న అర్హులైన రైతులకు వెంటనే భూ పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ, రైతు రక్షణ సమితి అధ్యక్షుడు యాదల్ల రాజేష్ ఆధ్వర్యంలో నేడు పెడబల్లి, పి.కొత్తపల్లి పంచాయతీలలో ప్రచార రథంతో రైతు రక్షణ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని రైతులు, ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకొని, భూ పట్టాల కోసం జరుగుతున్న పోరాటానికి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. అలాగే, ప్రస్తుతం ఎన్‌పీ కుంట మండలంలోని అనేక గ్రామాలు తీవ్ర కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాభావం కారణంగా వ్యవసాయం పూర్తిగా దెబ్బతిని, ఉపాధి లేక ప్రజలు వలస వెళ్లే పరిస్థితి నెలకొంది. పశువులకు మేత, తాగునీరు కూడా అందక రైతులు, పశుపోషకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దశాబ్దాలుగా సాగులో ఉన్న రైతులకు వెంటనే భూ పట్టాలు పంపిణీ చేయాలని, రైతుల సమ్మతి లేకుండా ఎలాంటి భూసేకరణ చేపట్టకూడదని, కరువు ప్రభావిత గ్రామాలకు తక్షణ ఉపశమన చర్యలు చేపట్టి తాగునీరు, పశువులకు మేత అందించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ పెద్దలు, యువకులు, రైతు రక్షణ సమితి నాయకులు పాల్గొని యాత్రకు తమ సంఘీభావం తెలిపారు.

# బ్లూమూన్ పాఠశాలలో ఘనంగా యోగా స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్



యోగాసనాలు చేస్తున్న విద్యార్థినీలు

**కదిరి, జులై 16 ప్రభాతవార్త**

ఉమ్మడి అనంతపురంజిల్లా యోగా స్పోర్ట్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జిల్లా యోగా ఛాంపియన్ షిప్-2026 కార్యక్రమాన్ని కదిరి రూరల్ మండలంలోని బ్లూమూన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యోగా క్రీడాకారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా బ్లూమూన్ విద్యా సంస్థల చైర్మన్ మంచి శివశంకర్ మాట్లాడుతూ.. యోగాసనాలు భారత దేశం ప్రపంచానికి అందించిన అపూర్వమైన వరం అన్నారు. యోగా, కేవలం శారీరక, వ్యాయామం మాత్రమే కాదని, అది మనసు, శరీరం, ఆత్మను సమన్వయం చేసే మహోన్నత సాధనం అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు యోగా, ఆసనాలు చేయడం ద్వారా ఏకాగ్రత, ఆత్మ విశ్వాసం, క్రమశిక్షణ పెంపొందుతాయన్నారు. దీంతో విద్య రంగంతోపాటు ప్రతి రంగంలో విజయాలు సాధించ వచ్చున్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురూజీ మురళీ కృష్ణ, యోగా స్పోర్ట్స్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు మనోహర్‌రెడ్డి, జయచంద్ర, కమిటీ సభ్యులు రామాంజులు, రమేష్‌నాయక్, రాహుల్ బాబు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కస్తూరిబా కాలనీలో తాగునీటి సమస్య తీవ్రం

**400 కుటుంబాలకు సత్యసాయి తాగునీటి సరఫరా కల్పించాలని విజ్ఞప్తి**




అధికారులకు వినతి పత్రం అందించిన కాలనీవాసులు

**ముదిగుబ్బ జూలై 16 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కస్తూరిబా కాలనీలో తాగునీటిసమస్య రోజు రోజుకు తీవ్రమవుతోంది గత కొన్ని రోజులుగా తాగునీటి కొరత అధికంగా ఉండడంతో కాలనీవాసులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్య పరిష్కారం కోసం పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించిన ఫలితం లేకపోవడంతో గురువారం మండల అధికారికి వినతిపత్రం సమర్పించి వెంటనే చర్యలుతీసుకోవాలని కోరారు. కదిరి అనంతపురం జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న కస్తూరిబా కాలనీలో సుమారు 400 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. అయితే ఈ కాలనీకి పంచాయతీ ఆధ్వర్యంలో కేవలం రెండు బోర్లు మాత్రమే ఉన్నాయి అందులో ఒక బోరు గత రెండు నెలలుగా చెడిపోయి మరమ్మతులకు నోచుకోక ఉపయోగానికి లేకుండా పోయిందని ప్రస్తుతం ఆధారంగాఉన్న మరో బోరు కూడా తరచూమరమ్మతులకు గురి అవుతుండడంతో కాలనీవాసులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలోని మహిళలు. వృద్ధులు తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని రోజువారిపనులు సైతం ఇబ్బందికరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి కోసం గంటలు తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. ముదిగుబ్బ పట్టడానికి సత్యసాయి తాగునీటి పథకం ద్వారా నీటి సరఫరా జరుగుతున్నప్పటికీ జనాభా ఎక్కువగా ఉన్న కస్తూరిబాకాలనీకి మాత్రం ఆసౌకర్యం అందకపోవడం పట్ల కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు 400 కుటుంబాలు నివసిస్తున్న కాలనీని సత్యసాయి నీతి సరఫరా పరిధిలోకి తీసుకురావాలని శాశ్వతంగా తాగునీటి సమస్యనుపరిష్కరించాలని అధికారులను కోరారు. వెంటనే చెడిపోయిన బోరుకు మరమ్మతులు చేపట్టడంతోపాటు కస్తూరిబాయ్ కాలనీకి సత్యసాయి తాగునీటి కనెక్షన్ కల్పించేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. ప్రజలు ప్రాథమిక అవసరమైన తాగునీటి సమస్యను అధికారులు అత్యవసరంగా పరిగణించి త్వరితరగతిన పరిష్కరించాలని కాలనీవాసులు అధికారులను కోరారు.

# ఘనంగా సాయినాథుని పల్లకి సేవ

**తాడిపత్రిఅర్బన్, జూలై 16 ప్రభాతవార్త**



సాయిబాబాను అలంకరించిన దృశ్యం

తాడిపత్రి పట్టణంలోని సంజీవనగర్ 5వ రోడ్డులో వెలసిన శివసాయిమందిరములో గురువారం సాయినాథుని పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం షిరిడి సాయిబాబాకు అర్చకులు మారుతిప్రసాద్ శర్మ పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం అర్చనలతో పాటు మధ్యాహ్నహారతి, కాకడాహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# రోడ్డంతా గుంతలమయం.... ప్రయాణం నరకప్రాయం

**- కంకర తేలిన రహదారిపై ఇబ్బందులు పడుతున్న వాహనదారులు**



గుంతలమయమైన యల్లనూరు రోడ్డు

**యల్లనూరు, జూలై 16 ప్రభాతవార్త**

రోడ్డంతా గుంతలమయమై ప్రయాణం నరకప్రాయంగా మారింది. కంకర తేలిన రహదారిపై ప్రయాణించాలంటే వాహనదారులకు తిప్పలు తప్పడంలేదు. వివరాలు ఇలా వున్నాయి. తాడిపత్రి నుండి యల్లనూరు వెళ్లే రహదారిలో 10 కిలోమీటర్ల మేర డబుల్ రోడ్డు వుంది. మిగిలిన 15 కిలోమీటర్లు యల్లనూరు మండల కేంద్రం వరకు సింగిల్‌రోడ్డు వుంది. ఈ రహదారి మధ్య బిటి రోడ్డు కంకరతేలి గుంతలమయమైంది. క్రమేనా తారలేచి కంకర తేలింది. దీంతో రహదారి వెంబడి గుంతలు ఏర్పడ్డాయి. నెలలు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే లేకపోవడంతో వాహనదారులకు తిప్పలు తప్పడంలేదు. ఈ విషయంపై పలుమార్లు వాహనదారులు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదు. దీంతో బస్సులు, ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, ఇతర వాహనాలు వెళ్లాలంటే ఇబ్బందికరంగా మారింది. ఈ రహదారి వెంబడి నిరంతరం వెళుతున్న వాహనాలతో తార లేచి గుంతలు ఏర్పడ్డాయి. పలుమార్లు ప్యాచ్‌వర్క్‌లు చేసినా ఫలితం లేకుండా పోతోంది. ఈ గుంతల్లో వాహనాలు వెళుతున్న సమయంలో ఏమైనా ప్రమాదాలు చోటు చేసుకుంటాయేమోనని వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. రహదారి గుంతలమయం కావడంతో వచ్చిపోయే వారు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు నిర్వహించి వాహనదారుల ఇబ్బందులు తొలగించాలని పలువురు కోరుతున్నారు.

# మట్కా బీటర్లు అరెస్ట్ - రూ.11,570 స్వాధీనం



మట్కా బీటర్లను చూపుతున్న ఎస్ఐ

**పెద్దవడుగూరు, జూలై 16 ప్రభాతవార్త**

పెద్దవడుగూరులోని మేడిమాకులపల్లి రోడ్డులో మట్కా నిర్వహిస్తున్న నలుగురు మట్కా బీటర్లను గురువారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ వి.రాఘవేంద్రప్ప తెలిపారు. మట్కా నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు సిఐ నరేంద్రరెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఐ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి మట్కా నిర్వహిస్తున్న నలుగురు మట్కా బీటర్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 11,570 రూపాయల నగదుతో పాటు 7 మట్కా చిటీలు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు నడుం బిగించిన వీ.కే

**మొదటిపేజీ తరువాయి...** బాధ్యతలుకూడా అనంతపురం కమిటీ తరుపున చూసేవారు. 1946 ఎన్నికల ముందు ఆదోని నుండి అనంతపురం వచ్చారు. ఈ ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా తరిమెల నాగిరెడ్డి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నీలం సంజీవరెడ్డి పోటీ చేశారు. ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం గ్రామాలన్ని సైకిల్‌పైన తిరిగి ప్రచారం చేశారు. తాలూకాలోని చాలా గ్రామాల్లో పెద్ద రైతులందరూ వీరికి బంధువులే. ఈఎన్నికల తర్వాత వికే ఆదినారాయణ రెడ్డికి పార్వతమ్మతో వివాహంజరిగింది. ఈమెది తరిమెలగ్రామం. చిన్నప్పటి నుండి ఆమె పెదనాన్న ఇంట్లో పెరిగింది. పెళ్లయిన తర్వాత చీమల వాగు పల్లెలో కాపురం పెట్టారు. 1948లో వీకే పై అరెస్టు వారెంట్ జారీ అయింది. రహస్య జీవితానికి వెళ్లాల్సి వచ్చింది. వీరిని పట్టుకోవడానికి మొదట వి.కె.తండ్రిని ఆ తర్వాత కొద్ది రోజులకు అన్నను అరెస్టు చేశారు. ఇంటి దగ్గర భయానక వాతావరణాన్ని సృష్టించారు. ఆసమయంలో వీ.కేచెల్లెలు పార్వతమ్మ. భార్యపార్వతమ్మ దృఢంగా నిలబడ్డారు. 1946లో శిస్తు సత్యాగ్రహం ప్రారంభమైంది. ఈ సందర్భంగా వీకే భార్య పార్వతమ్మ అరెస్టయి జైలుకు వెళ్ళింది. 1952 ఎన్నికల తర్వాత పార్టీ నిర్ణయం మేరకు వీకే ఆదినారాయణ రెడ్డి తన నివాసాన్ని 1954లో గుంతకల్ కు మార్చారు. 1958 వరకు అక్కడే ఉన్నారు. రైల్వే కార్మికుల సంఘటితంచేయడం. స్థానిక గూండాలు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడడం నిత్యకృతం అయినది.. ఈ క్రమంలో గుత్తి, గుంతకల్ రైల్వే కార్మికుల్లో కమ్యూనిస్టు పార్టీని నిర్మించారు. 1962లో అనంతపురంలో జరిగిన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మహాసభల నిర్వహణలో వీకే ఎంతో కృషి చేశారు. 1962లో జరిగిన ఎన్నికలలో గుత్తి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా వి .కే. గెలుపొందారు. కమ్యూనిస్టు పార్టీ ప్రజా ప్రతినిధిగా ప్రజల్లో పార్టీ విస్తరింపు చేయడానికి నిరంతరం కృషి చేశారు. 1964 సంవత్సరంలో పేరూరు వద్ద అప్పర్ పెన్నర్ ప్రాజెక్ట్ నిర్మించాలని దాదాపు నాలుగు వేల మంది రైతుల సమీకరించి మహాసభ నిర్వహించడం జరిగినది. ఈ పోరాటాల ఫలితంగా అప్పుడు ప్రభుత్వం దిగివచ్చి అప్పర్‌పెన్న ప్రాజెక్టు నిర్మించడం జరిగింది .జిల్లా కరువు నీటిపారుదల అంశాలను ఆయనకు తలలో నాలుక లాగా ఉండేవి. జిల్లాను శాశ్వత కరువు నివారణ జిల్లాగా మార్చేందుకు అప్పటి చీఫ్ ఇంజనీర్ అయిన నీటిపారుదల నిపుణులు, శివరామకృష్ణయ్య తో ఉన్న పరిచయం వల్ల ఈజిల్లాను కరువు బారి నుండి కాపాడాలని ఆలోచనతో హంద్రీనీవా ప్రాజెక్టును రూపకల్పన చేయించడంజరిగినది. ఈప్రాజెక్టు వెంటనే పూర్తి చేసి రాయలసీమ జిల్లాలలో ఉన్న రైతన్న ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ రాయలసీమ వ్యాప్తంగా ఉద్యమాలకు రూపకల్పన చేస్తూ ముందుండి నడిపించిన చరిత్ర వీకేది. తన యావత్ జీవితకాలం తపించారుపోరాడారు. రాయలసీమఅభివృద్ధికి ప్రత్యామ్నాయ విధానాలు రూపొందించిన జ్ఞానీ. నీటిరాజకీయంతోపాటు. పరిశ్రమలు కావాలని జిల్లాలోఉన్న భూగర్భఖనిజసంపద ఆధారంగావాటిని నిర్మించాలని అధికారులను ప్రభుత్వాలను డిమాండ్ చేసేవారు. తన తుది శ్వాస వదిలేవరకు పాలకపార్టీనేతలు దౌర్జన్యాలను ఖండించడంలోనూ. ప్రభుత్వాలపై నిర్మాణాత్మక విమర్శలు చేయడంలోనూ ఒక క్షణం ఆయన వెనుకబడా లేదంటే అతిశయోక్తి కాదు. అంతేకాకుండా 19901992మధ్యకాలంలో తాడిపత్రి ప్రాంతంలో జెసి దివాకర్ రెడ్డి కుటుంబం చేస్తున్నా. ఫ్యాక్షనిజం. మరియు దౌర్జన్యాలను. అక్రమాలకు. వ్యతిరేకిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా తాడిపత్రి పట్టణంలోఅప్పటి రాష్ట్ర లో ఉన్న ప్రతి పక్ష పార్టీ ల రాష్ట్ర నాయకులు పిలపించి పెద్ద బహిరంగ సభ జరపడం జరిగింది ఈ బహిరంగ సభకు సిపిఐ అగ్రనాయకులు నీలం రాజశేఖర్ రెడ్డి తెలుగు దేశం పార్టీ నుండీ అప్పటి జిల్లా అధ్యక్షులు గాదిలింగప్ప మరియు జనతాదల్ పార్టీ నాయకులు సిపిఎం పార్టీ నాయకులు అందురు పాల్గొని ఈ సందర్భంగా జె సి దివాకర్ రెడ్డి కుటుంబం దౌర్జన్యాలను అరికట్టడంలో ఈ బహిరంగ సభ చాలా ఉపయోగపడింది ఈబహిరంగసభ జయప్రదం కావడానికి వి కె ఆదినారాయణ రెడ్డి కృషిమరువలేనిది. 19941997 మధ్యకాలంలో తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్నా సమయంలో దివంగతమాజీమంత్రి పరిటాల రవీంద్ర నేతృత్వంలో జరిగిన దౌర్జన్యాలు, బెదిరింపులు పైకూడా ఎప్పటికి ఎప్పటికి ఖండిస్తూ రావడం జరుగుతూ వచ్చినది. రాజకీయంగా ఆయనది వజ్ర సంకల్పం కమ్యూనిజం ప్రజలకు నిజమైన విముక్తి మార్గమని నమ్మినాడు. ఆచరించాడు. వందలాదిమంది యువతీ యువకులను కమ్యూనిస్టు ఉద్యమం వైపు నడిపిస్తూ నాయకులు తయారు చేస్తూ ముందుకు నడిపించాడు. 1997 సంవత్సరం జులై 18వ తేదీన జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ ప్రారంభ నిర్మాణంలో మిగిలిన మూల స్తంభం కూలిపోయింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో పదవిలో ఉండగానే నయన బయాన పద్ధతుల్లో నాలుగు రాళ్లు వెనకేసుకోవాలని , తక్కువ కాలంలో కోట్లాది రూపాయల సంపాదించాలని వివిధ పార్టీల్లో ఎందరోనేతలు, వారి అనుచరులు ఎందరో ఉన్నారు. తక్కువ శాతం మంది నేతలు విలువలతో జీవితాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. నేటి రాజకీయ పరిస్థితుల్లో వీకే జీవితం రాజకీయాల్లో ఉన్న యువతీ యువకులకు, సామాన్య ప్రజలకు ఆదర్శమవుతుందని ఆశిద్దాం.

# వైసీపీ హయాంలో సీఎంఆర్ఎఫ్‌ను పూర్తిగా విస్మరించారు.

- 23 మందికి రూ.15.26 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- పేదల ఆరోగ్య భరోసాకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు


సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం, జూలై 16 ప్రభాతవార్త:**
వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదల వైద్య చికిత్సలకు ఆర్థిక చేయూత అందించే ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) పథకాన్ని పూర్తిగా విస్మరించారని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అర్హులైన ప్రతి బాధితుడికి వేగంగా సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు. గురువారం కళ్యాణదుర్గం లోని ప్రజావేదికలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన 23 మంది అనారోగ్య బాధితులకు మొత్తం రూ.15,26,220 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు స్థానిక టీడీపీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ పేదల సంక్షేమం విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎలాంటి రాజీ పడడం లేదన్నారు. తీవ్రమైన అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధిద్వారా సకాలంలో ఆర్థిక చేయూత అందిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి పంపే సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులను ప్రత్యేకంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆలస్యం లేకుండా చెక్కులు అందజేస్తున్నారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ పథకం అమలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురై ప్రజలు ఆ పథకాన్ని మరచిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, పేదల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పడిపాటి నారాయణప్ప, కర్లకుంట రామాంజనేయులు, నరసింహామూర్తి, గోళ్ల జాలప్ప, తులసిబాయి, సుగాలి చంద్రానాయక్, రాము, మాల గోవిందప్ప కుటుంబ సభ్యులు, వడ్డే సాయితేజ, పీట్ల అశోక్, తరుణ్ కుమార్, కుమ్మరి వైష్ణవి, తాటితిప్పమ్మ, కురుబతిమ్మప్ప కుటుంబ సభ్యులు, నీలక్షిత, వరలక్ష్మమ్మ,వాలిపిరెడ్డిబాస్కర్‌రెడ్డి కుటుంబ సభ్యులు, బోయజమునమ్మ, ముసలక్కగారి సువర్ణమ్మ, ఉప్పర అక్కులప్ప, గొల్ల వరలక్ష్మి, బేబీఆఫ్ దొనక్కగారి గంగమ్మ కుటుంబ సభ్యులు, చాపిరి అక్కమ్మ తదితర లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధే మా ప్రధాన ఎజెండా

- గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం - టిడిపి కార్యాలయంలో ప్రజాధర్బార్


ప్రజాధర్బార్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**పామిడి, జులై 16 ప్రభాతవార్త**
అభివృద్దే మా ప్రధాన ఎజెండా అని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయం నందు అధికారులతో కలిసి గురువారం ప్రజాధర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించిన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రజల నుండి వినతులను స్వీకరిస్తూ వాటిని అక్కడికక్కడే పరిష్కరించటానికి చర్యలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'ప్రజాధర్బార్'ను చేపడుతున్నామని తెలిపారు. ఎన్డీఏ కూటమి పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో అధికారులంతా ఓటర్లతో మమేకమై జిల్లాలో గుంతకల్లు నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలుపటం గర్వించదగ్గ విషయం అన్నారు. పార్టీ కోసం పని చేసిన వారిగి తగిన గుర్తింపు ఉంటుందని తెలియజేస్తూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా ముందుకు సాగుతూ విజయ సాధకు కృషి చేయాలని గుమ్మనూరు జయరాం పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, తహశీల్దార్ షర్మిల, డిప్యూటీ ఎంపీడీఓ అశ్వర్థమనాయుడు, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.


ప్రజల నుండి వినతులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ


సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే

**కదిరి, జులై 16 ప్రభాతవార్త**
కదిరి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరు అయిన చెక్కులను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చేతులు మీదుగా లబ్దిదారులకు అందజేశారు. 11 మంది లబ్దిదారులకు రూ.6,02,438 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆర్థికంగా యిబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు వైద్య ఖర్చులు భారం కాకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం ప్రయోజనాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా 605 మంది లబ్దిదారులకు మొత్తం రూ.5,12,88,317 చెక్కులను లబ్దిదారులకు అందజేసినట్లు తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున కదిరి నియోజకవర్గానికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హంద్రీనీవా కాలువ పనులు పై పరిశీలన యాత్రను విజయవంతం చేయడం

ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



**బెలుగుప్ప జూలై 16. ప్రభాతవార్త**
రాసుకున్నావా బెలుగుప్ప మండల పరిధిలో బూదుగుమ్మ రామ సాగ్రం లో గురువారం రోజున రాష్ట్ర పంచాయతీ విభాగ సెక్రటరీ త్రిలోకనాథ్ రెడ్డి ఇంటి ఆవరణములో ఉరవకొండ వైయస్సార్సీపి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి రాయలసీమ వైయస్సార్సీపి సాగునీటి ప్రాజెక్టు ప్రతినిధి రమణ హంద్రీనీవా కాలువ పనులపై పరిశీలన యాత్రను 19/7/2026వ తేదీన విజయవంతంగా చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులకు అధికార పార్టీ 3600 కోట్లు ఖర్చుపెట్టి నూరు రోజులలో పూర్తి చేశామని అధికార పార్టీ తెలుగుదేశం గొప్పలు చెప్పుతున్నదని ఈ లైనింగ్ పనులలో నాసిరకంగా సిమెంట్ పూత పూసి కాలువలో నీరు నిలవలేక పోతున్నాయి బెలుగుప్ప మండల పరిధిలో ఉన్న గ్రామాలు కోడేరు మండల పరిధిలో ఉన్న గ్రామాలు బోరులలో నీళ్ళు లేక రైతులు పెట్టిన పంటలకు నీళ్ల లేక పంటలన్నీ ఎండిపోతున్నారు కాలువలైనింగ్ చేయడం వల్ల భూగర్భ జలాలు కూడా ఇంకిపోయినాయి ఆత్మకూరు కోడేరు బెలుగుప్ప గ్రామాలలో కనీసం 250మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాలేదు ఆనాడు మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి వల్ల ఈ హంద్రీనీవా ప్రాజెక్టును రెండు జిల్లాలకే పరిమితి చేయాలని ప్రణాళికలను రచించాడు ఆయన మరణించిన తర్వాత ఈ హంద్రీనీవాన్ పనులు చేస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదు అధికార పార్టీ అవి చేస్తాం ఇవి చేస్తామని సంకలు గుద్దుకుంటుంది అని అన్నారు ఈ యాత్రకు అధిక సంఖ్యలో రైతులు ప్రజలు పాల్గొనాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కోడేరు ఎంపీపీ నారాయణరెడ్డి కూడేరు మండల కన్వీనర్ ?బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మండల కన్వీనర్ మచ్చన్న శ్రీనివాసులు రామాంజనేయులు గోవిందరెడ్డి వెంకటరెడ్డి ప్రసాద్ తిమ్మారెడ్డి రమేష్ బాబు శ్రీనివాసులు ఎర్రి స్వామి నరేంద్ర వైఎస్ఆర్సిపి మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించండి

- ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్


ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, జులై 16 ప్రభాతవార్త**
ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆసుపత్రి ఆవరణలో చేపట్ట వలసిన అభివృద్ధి పనులపై చర్చించారు. ప్రధానంగా అన్నాక్యాంటీన్‌ఏర్పాటు, రోగులకు, వారిబంధువుల కోసం శాశ్వత వాహనాల పార్కింగ్ స్థలం అభివృద్ధి, ఆసుపత్రి లే అవుట్ డ్రాయింగ్ సిద్ధం చేసి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని సూచించారు. ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ వైద్య శాల తరహాలో ఆధునిక వసతులను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ కళావతి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.హుస్సేన్, వైద్యాధికారులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో ఎమ్మెల్యే భేటీ

తాజా రాజకీయ పరిణామాలపై చర్చ

**అనంతపురం క్రైమ్ జులై 16 ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భేటి అయ్యారు. గురువారం విజయవాడలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి సన్మానం చేసారు. నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు. పార్టీ తరుపున చేపట్టిన కార్యక్రమాలు, ఎస్ఐఆర్ వంటి వాటిపై చర్చించారు. పార్టీ సంస్థాగతంగా బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా చేయాలని సూచించారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే కసరత్తు చేయాలన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కూడా ఎన్నికలతో పాటు పలు అంశాలను పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు.


శ్రీనివాసరావును సన్మానిస్తున్న ఎమ్మెల్యే

# ఏ.ఎస్.డి.డి జాబితా పెండింగ్ త్వరితగతిన పూర్తి చేస్తాం


వీడియో కాన్ఫరెన్స్‌లో చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ కి వివరించిన కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్

**అనంతపురం. కలెక్టరేట్ జులై 16 ప్రభాతవార్త**
అమరావతి, వెలగపూడిలోని ఏపీ సెక్రటేరియట్ లో ఉన్న చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం నుంచి గురువారం 2026 ప్రత్యేక విస్తృత ఓటర్ల జాబితా సవరణలో భాగంగా డిజిటలీకరణ, ఏ.ఎస్.డి.డి జాబితాల తయారీ,పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పనులలో పురోగతిపై జిల్లా కలెక్టర్ లతో చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌ల వివేక్ యాదవ్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్, డిఆర్ఓ ఏ.మలోల, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్‌లో భాగంగా ఏ.ఎస్.డి.డి జాబితాలకు సంబంధించి మొత్తం 31,914 ఎన్యుమరేషన్ ఫారాలు రావడం జరగగా, అందులో ఇంకా 7,274 పెండింగ్ ఉండడం జరిగిందని, పెండింగ్ త్వరితగతిన పూర్తి చేస్తామని వివరించారు. నోమ్యాపింగ్ సంబంధించి అనంతపురం అర్బన్ లో 91,170 ఉన్నాయని, వాటిని మళ్లీ సరిచూడడం చేస్తామన్నారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో భాగంగా జిల్లాలో 2,226 పోలింగ్ కేంద్రాలు ఉండగా, కొత్తగా 330 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు.


వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

# కాలువపల్లి, కాలువ పల్లి తాండ అంగన్వాడి కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

- ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి



**బెలుగుప్ప జూలై 16 ప్రభాతవార్త**
మండల పరిధిలో కాలుపల్లి అంగన్వాడి కేంద్రాలను గురువారం ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. తనిఖీ భాగంలో అధికారి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు సంపూర్ణ పోషణ భాగంగా గుడ్లు, పాలు బాలామృతం వంటి పౌష్టిక ఆహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలన్నారు ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారము పంపిణీలో ఎటువంటి సమస్యలు ఉన్నా చర్యలు తప్పవని హెచ్చరించారు బరువు తక్కువ ఉన్న పిల్లలు స్టెంటెడ్ పిల్లలకు కూడా అంగన్వాడి కేంద్రాల్లో ఆహారం తినేలా చూడాలని వారికి ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను వేయించి క్రమం తప్పకుండా పౌష్టిక ఆహారం ఇవ్వాలన్నారు అంగన్వాడి కేంద్రాలపై సీపీడీవోలు సూపర్వైజర్లు ప్రతినెల కనీసం రెండుసార్లైనా తనిఖీ చేయాలని ఆదేశించారు అంగన్వాడి కార్యకర్తకు అంగన్వాడి ఆయాకు సూపర్వైజర్ కు షోకస్నోటీసులు జారీఇవ్వాలని ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి గారు ఐ సి డి ఎస్ పిడికి సూచించారు ఈ కార్యక్రమంలో డీఎస్ఓ శోభారాణి ఐసిడిఎస్ పిడి సాహిదాబేగం డిఎం రమేష్ రెడ్డి సోషల్ వెల్ఫేర్ డిడి రాజేశ్వరమ్మ బిసి వెల్ఫేర్ డిడి కుశుబు కొఠారి ఫుడ్ సేఫ్టీ అధికారి తస్లీమ్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయ గోపుర నిర్మాణానికి రూ.2 లక్షల దాతృత్వం

తొలి విడతగా రూ.1 లక్ష విరాళం అందజేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం, జూలై 16 ప్రభాతవార్త**
దేవాలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తూ కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మరోసారి దాతృత్వాన్ని చాటుకున్నారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ఒంటిమిద్ది గ్రామంలో శ్రీ దుర్గమ్మ ఆలయ గోపుర నిర్మాణానికి గ్రామస్థులు సహాయం కోరగా, తన స్వంత నిధుల నుంచి మొత్తం రూ.2 లక్షలు విరాళంగా అందజేస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీలో భాగంగా ప్రజావేదిక కార్యక్రమంలో తొలి విడతగా రూ.1 లక్షను గ్రామస్థులకు ఎమ్మెల్యే అందజేశారు. మిగిలిన రూ.1 లక్షను ఆలయ గోపుర నిర్మాణ పనులు ప్రారంభమైన అనంతరం అందజేస్తానని తెలిపారు. ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధి గ్రామాల సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాలకు అనుగుణంగా దేవాలయాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే అందించిన విరాళానికి గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ గోపుర నిర్మాణానికి అందించిన ఈ సహాయం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది.


శ్రీ దుర్గమ్మ ఆలయ గోపుర నిర్మాణానికి తొలి విడతగా రూ.1 లక్ష విరాళాన్ని గ్రామస్థులకు అందజేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు.

# అత్యంత వైభవంగా సాయి జగన్నాథ రథోత్సవం

రథాన్ని లాగిన మాజీ మంత్రి పల్లె ఆర్డీవో సువర్ణ

**పుట్టపర్తి టౌన్, జూలై 16, ప్రభాతవార్త**
పుట్టపర్తిలో సాయి జగన్నాథ రథోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. సాయి సంకీర్తనలు, భజనలతో పుట్టపర్తి ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. వేలాది మంది సాయిభక్తులు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొని సాయి జగన్నాథ స్వామి రథోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీఓ సువర్ణలు ముఖ్య అతిథిగా హాజరై రథోత్సవానికి ప్రత్యేక పూజలు నిర్వహించి జగన్నాథ స్వామి ఆశీస్సులు పొందారు. అనంతరం సాయిభక్తులతో కలిసి జగన్నాథ రథాన్ని లాగారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, పుట్టపర్తి ప్రపంచానికి ఆధ్యాత్మిక సందేశాన్ని అందించే పవిత్రక్షేత్రమని అన్నారు. సత్యసాయి బాబా బోధించిన ప్రేమ, సేవ, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సోదరభావం, భక్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. రథోత్సవంలో పాల్గొన్న భక్తులు భజనలు, సాయి నామస్మరణతో ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి పట్టణ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


రథాన్ని లాగుతున్న మాజీ మంత్రి పల్లె, ఆర్ డి ఓ సువర్ణ

# పాఠశాలల్లో గైడ్స్ వాడకం పూర్తి నిషేధం...!

ఉత్తర్వులు జారీ చేసిన పాఠశాల విద్యాశాఖ


అధికారిక నోటీసు
PAAP
పాఠశాలల్లో గైడ్స్ & అనధికారిక ప్రైవేట్ స్టడీ మెటీరియల్ వాడకంపై పూర్తి నిషేధం
➤ ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ, SCERT, అమరావతి వారి ఉత్తర్వుల (Rc.No.11/T6/SCERT/2020) ప్రకారం,
➤ రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో (ప్రభుత్వ, స్థానిక సంస్థలు, ఎయిడెడ్ మరియు గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలు) గైడ్లు, కీబుక్స్ మరియు అనధికారిక ప్రైవేట్ స్టడీ మెటీరియల్ వినియోగం పై కఠిన నిషేధం విధించబడింది.
➤ పాత జీవో అమలు: G.O.Ms.No.17, తేదీ: 14.05.2014
➤ ఆలోచనా సామర్థ్యం: బట్టీ పట్టడం (Rote Learning) నిషేధం; ఆలోచనా శక్తి పెంపు
➤ పాఠ్యపుస్తకాలే ప్రామాణికం: SCERT పుస్తకాలే ఆధారం
➤ యాజమాన్యం బాధ్యత - Headmasters monitor
➤ అధికారుల పర్యవేక్షణ – RJDSE, DEO, MEO
➤ తల్లిదండ్రులకు సూచన: SCERT పాఠ్యపుస్తకాలు మాత్రమే వాడాలి. ఫిర్యాదులకు MEO/DEO ని సంప్రదించండి.
మన పిల్లల భవిష్యత్తు – బట్టీ పట్టే విద్య కాదు, సొంతంగా ఆలోచించే, సృజనాత్మక విద్య!
ఆధారం: Rc.No.11/T6/SCERT/2020, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ, SCERT, అమరావతి
ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (PAAP), (రిజి.నెం.6/2022) ఆంధ్రప్రదేశ్ కమిటీ ఫోన్: +91 63053 13558, ఈమెయిల్: parentsassociationap@gmail.com

**అనంతపురం న్యూటౌన్, జూలై 16 ప్రభాతవార్త**
రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో (ప్రభుత్వ, స్థానిక సంస్థలు, ఎయిడెడ్,గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలు) గైడ్లు, కీబుక్స్ మరియు అనధికారిక ప్రైవేట్ స్టడీ మెటీరియల్ వినియోగం పై పాఠశాల విద్యాశాఖ కఠిన నిషేధం విధించబడింది. ఈమేరకు ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ, ఎస్సిఈ ఆర్టి వారిఉత్తర్వుల (ఆర్‌నెంబర్ సి.11/టి6/ఎస్సిఈఆర్టి/2020) నిర్ణయం తీసుకోవడం జరిగింది.

**పాత జీవో అమలు:** విద్యార్థుల మేధోశక్తిని కాపాడటానికి ఇప్పటికే జీవో ఎంఎస్ నెంబర్ 17 ను 2014 మే 14న విడుదల చేసింది. ఆ జీవోలోని నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

**ఆలోచనా సామర్థ్యం:** గైడ్ల వాడకం వల్ల విద్యార్థులు జవాబులను బట్టీ పట్టడం అలవాటు చేసుకుంటున్నారు. దీని వల్ల వారిలో సహజమైన ఆలోచనా శక్తి, సమస్య పరిష్కార సామర్థ్యం మరియు సొంతంగా వ్యక్తీకరించే సామర్థ్యం గణనీయంగా తగ్గుతోంది.

**పాఠ్యపుస్తకాలే ప్రామాణికం:** ఎస్సిఈఆర్టి పాఠ్యపుస్తకాల్లోని ప్రతి యూనిట్ చివర ఉన్న వ్యాయామాలు విశ్లేషణాత్మకంగా రూపొందించబడ్డాయి. విద్యార్థులు వీటిని సొంతంగా ఆలోచించి రాయాలి. గైడ్ల నుంచి లేదా ఇతరుల నోట్స్ నుంచి కాపీ చేయడం పూర్తిగా నిషేధించబడింది.

**పాఠశాల యాజమాన్యం బాధ్యత:** అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాల స్థాయిలో గైడ్లు మరియు ప్రైవేట్ మెటీరియల్ వినియోగం జరగకుండా పర్యవేక్షించాలి. ఎవరైనా ఉపాధ్యాయులు గైడ్లు కొనుగోలు చేయమని ప్రోత్సహించినా లేదా పాఠశాలలో అనుమతించినా అది ప్రభుత్వ ఉత్తర్వుల ది. క్రమశిక్షణారాహిత్యంగా పరిగణించబడుతుంది.

**విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ**
ఆర్జెడి లు, జిల్లా విద్యాశాఖాధికారులు,మండల విద్యాశాఖాధికారులు ఈ నిబంధనలను క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయడానికి అన్ని చర్యలు తీసుకోవాలి.

**విద్యార్థుల తల్లిదండ్రులకు సూచన:**
మీ పిల్లలకు పాఠశాలల్లో ఎస్సిఈఆర్టి పాఠ్యపుస్తకాలు మాత్రమే అమలు చేయాలి. నిబంధనలకు విరుద్ధంగా గైడ్లు లేదా ప్రైవేట్ స్టడీ మెటీరియల్ వాడుతున్నట్లు గమనించిన వెంటనే సంబంధిత మండల విద్యాశాఖాధికారి లేదా జిల్లా విద్యాశాఖాధికారి కి సమాచారం అందించి చర్యలు తీసుకోవాలి.

**మన పిల్లల భవిష్యత్తు బట్టీ పట్టే విద్య కాదు: సొంతంగా ఆలోచించే, సృజనాత్మక విద్య!**
ఆధారం: ఆర్సి నెంబర్ 11/టి6/ఎస్సిఈఆర్టి/2020 ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ, ఎస్సిఈఆర్టి, అమరావతి. ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పిఎపి) (రిజి.నెం.6/2022) ఆంధ్రప్రదేశ్ కమిటీ ఫోన్: +91 63053 13558. ఈమెయిల్: parentsassociationap gmail.com.

# పారదర్శకంగా నిధుల వ్యయాన్ని చేపట్టండి

- సాగునీటి సమస్యలపై దృష్టి సారించండి - జడ్పి సిఇఓ విజయలక్ష్మి


సమావేశంలో మాట్లాడుతున్న జడ్పి సిఇఓ విజయలక్ష్మి

**అనంతపురం సిటీ, జులై 16 ప్రభాతవార్త**
మండల పరిషత్‌లకు విడుదలయ్యే నిధులలో పారదర్శకంగా వ్యయం చేయాలని జడ్పి సిఇఓ విజయలక్ష్మి సూచించారు. జిల్లా పరిషత్ ప్రాంగణంలోని డిపిఆర్‌సి సమావేశ మందిరంలో జిల్లాలోని ఎంపిడిఓలతో జడ్పి సిఇఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఇఓ మాట్లాడుతూ.. 15వ ఆర్థిక సంఘం గ్రాంట్‌ల వినియోగం, పెండింగ్ పనులపై వివరాలు అందించాలని ఆదేశించారు. అదే విధంగా 2024-25, 2026-27 నిధుల వినియోగంపై నివేదికలు అందించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు నిధుల వినియోగం ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. అదే విధంగా జిల్లాలో వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా తాగునీటి ఎద్దడి మొదలయ్యే పరిస్థితి ఏర్పడే నేపథ్యంలో సాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఏఏ ప్రాంతాలలో తాగునీటి సమస్య ఉత్పన్నమయ్యే పరిస్థితి ఉందో నివేదికలు రూపొందించామని సూచించారు. అదే విధంగా తానా కార్యక్రమాలపై ఎంపిడిఓలు దృష్టి సారించాలన్నారు. తానా కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ మల్లికార్జున, డిడిఓలు శకుంతల, జిఎన్ఎస్ రెడ్డి, అమానుల్లా, జనార్ధన్‌రావు, వెంకటరత్నం, నరేష్, కృష్ణలతోపాటు ఉమ్మడి జిల్లా పరిధిలోని ఎంపిడిఓలు, జిల్లా పరిషత్ ఏఓలు హాజరయ్యారు.